In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంప్రదాయ శిల్పశాస్త్రాధ్యయనానికి తొలి కృతి

శిల్పదీపిక



శిల్పసిద్ధాంతి శివయోగి

మైసూరు మహారాజగురు

శ్రీశ్రీశ్రీ సిద్ధలింగస్వాములవారు

శిల్పకళాభారతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy



శిల్పకళాభారతి గ్రంథ ప్రచురణలకు నిరంతరం
సహకరిస్తూ ప్రోత్సహిస్తున్న పెద్దలు, నా
శ్రేయోభిలాషులు కోలార్ వాస్తవ్యులు వాస్తు జ్యోతిష
విద్వాంసులు బ్రహ్మశ్రీ చంద్రశేఖర్ ఆచార్య గారు,
హైదరాబాద్ వాస్తవ్యులు సాహిత్యాభిలాషులు
బ్రహ్మశ్రీ రంగోజు విజయకుమార్ గారు
సంయుక్తంగా ఈ గ్రంథముద్రణకు
సహకరించారు.

వారికి నా నమస్సులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

CENTRE FOR SHAIVA STUDIES Puducherry

సంప్రదాయ శిల్పశాస్త్రాధ్యయనానికి తొలి కృతి

శిల్పదీపిక

మూలం
శివయోగి శిల్పసిద్ధాంతి
మైసూరు మహారాజగురు
శ్రీశ్రీశ్రీ సిద్ధలింగస్వాములవారు

సంపాదకులు
ఆచార్య విశ్వకర్మ
కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ

అనుసృజన
ఆగమమార్తాండ - శిల్పశాస్త్రప్రవీణ
కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య ఎం.ఏ

ప్రచురణ
శిల్పకళాభారతి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సంప్రదాయ శిల్పశాస్త్రాధ్యయనానికి తొలి కృతి

శిల్పదీపిక

మూలం

శివయోగి శిల్పసిద్ధాంతి

మైసూరు మహారాజగురు

శ్రీశ్రీశ్రీ సిద్ధలింగస్వాములవారు

సంపాదకులు

ఆచార్య విశ్వకర్మ

కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ

అనుసృజన

ఆగమమార్తాండ - శిల్పశాస్త్రప్రవీణ

కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య ఎం.ఏ

తొలిముద్రణ: 2025, ప్రతులు: 1000

పుటలు: 8+64+16(కేటలాగ్)

వెల: ₹120/-

© శిల్పకళాభారతి

టైటిల్ డిజైన్: కాటెగారు రవికాంత్ కర్నూలు 90599 33399

ఇన్నర్ డిజైన్: కె.ముకేష్ గౌడ్ 88016 36727

ప్రచురణ : శిల్పకళాభారతి

ప్రతులకు : కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య

శ్రీ కామాక్షీదేవి పూజాపీఠం

శిల్పశాలవీధి, విద్యాధరపురం

విజయవాడ – 520012

చరవాణి: 9491411090

In Public domain. Digitization: Muthulakshmi Research Academy

శిల్ప కళాభారతి

శిల్పం విజ్ఞానానికి నాంది. ఈ సమస్త ప్రపంచమూ శిల్పం వలె సృష్టించబడింది. శిల్పం వల్లనే వృద్ధి చెందుతున్నది. నేడు మనం విజ్ఞానమని దేన్ని పిలుస్తున్నామో దాన్ని శిల్పం అంటారని ఋగ్వేదం చెప్పింది.

అథర్వవేదానికి ఉపవేదంగా స్థాపత్యవేదం ప్రఖ్యాతి పొందింది. వేదకాలం నాటికే యజ్ఞశిల్పం, రథశిల్పం, విమానశిల్పం, వాస్తుశిల్పం, ఆయుధ శిల్పం, ప్రాకారశిల్పం వంటి 14 రకాల శిల్పశాఖలు అత్యున్నత స్థితిలో ఉన్నవని వేద మంత్రాల ద్వారా తెలుస్తున్నది. శిల్పం కేవలం లౌకికమైన ఫలాన్నిస్తుందని చాలామంది అభిప్రాయం. కానీ శిల్పంతో దైవత్వాన్ని సాధించవచ్చని ఋగ్వేదంలోని ఋభువులు నిరూపించారు.

ప్రాచీన శిల్పర్షులు శిల్పశాస్త్రాల్ని రచించి మనకందించారు. విశ్వకర్మ ప్రణీతమైన విశ్వకర్మీయమ్, మయముని రచించిన మయమతం, కాశ్యపమహర్షి వ్రాసిన కాశ్యపశిల్పశాస్త్రం, అగస్త్యుని సకలాధికార శిల్పశాస్త్రం, భువనదేవాచార్యుని అపరాజితపృచ్ఛ, మానసారమహర్షి ప్రవచించిన మానసారం, బ్రహ్మప్రణీతమైన బ్రాహ్మీయ చిత్రకర్మశాస్త్రం, సరస్వతీ కృత సారస్వతీయ చిత్రకర్మశాస్త్రం, మండనసూత్రధారుని అనేక శిల్పశాస్త్ర గ్రంథాలు ఉండగా వాటిలో కొన్ని గ్రంథాలు నేడు తెలుగులో అలభ్యం. అటువంటి ప్రాచీన గ్రంథాలను తెలుగులో అనువదించి జనసామాన్యానికి అందించాలనే సదుద్దేశంతో శిల్పకళాభారతి ఆవిర్భవించింది.

ప్రాచీన శిల్ప గ్రంథముద్రణ - ప్రచారం, దేశం నలుమూలల నుండి అనేక శిల్పశాస్త్ర నిష్ణాతులచే సదస్సులు నిర్వహించడం, సంప్రదాయ శిల్పాచార్యులను సత్కరించడం, సంప్రదాయ శిల్పకళాశాల నిర్వహణ మొదలైనవి శిల్పకళాభారతి లక్ష్యాలు.

శిల్పకళాభారతి ద్వారా ఇంతవరకూ 25 గ్రంథాలు ప్రచురించబడి, విపుల జనాదరణకు నోచుకున్నాయి.

త్వరలో విశ్వకర్మీయం, ~~మానసారం~~,మనుసారం, ~~ఆయాది లక్షణమ్~~, ఆత్రేయతిలకమ్, ప్రాసాదమండనం, అగస్త్య సకలాధికార శిల్పశాస్త్రం, బ్రాహ్మీయ చిత్రకర్మ శాస్త్రం, సారస్వతీయ చిత్రకర్మశాస్త్రం వంటి శిల్పశాస్త్ర గ్రంథాలను తెలుగులో ముద్రించనుంది.

ఆచార్య విశ్వకర్మ	ఆగమవిద్వాన్, శిల్పశాస్త్ర ప్రవీణ
కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ	**కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య**
వ్యవస్థాపక అధ్యక్షులు	సంచాలకులు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గ్రంథ సంపాదకులు

ఆచార్య విశ్వకర్మ
కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ

ప్రకాశంజిల్లా రావినూతల గ్రామంలో సంప్రదాయ శిల్పాచార్య కుటుంబంలో శ్రీకందుకూరి మణిభూషణాచార్య, శ్రీమతి గంగలక్ష్మమ్మ దంపతులకు 09.09.1961లో జన్మించారు. శ్రీ యలవర్తి ఆంజనేయశాస్త్రిగారి వేద సంస్కృత పాఠశాలలో శ్రీప్రామర్తి నాగభూషణశర్మగారి వద్ద వేదపాఠం, షోడశ సంస్కారాలు, ప్రతిష్ఠావిధానం మొదలైనవి అధ్యయనం చేశారు. అనంతరం శ్రీ కడారు కూర్మాచార్యసిద్ధాంతిగారి వద్ద జ్యోతిష్యం, శ్రీ అద్దంకి నాగయాచార్య సిద్ధాంతిగారి వద్ద ప్రతిష్ఠా సంబంధమైన ప్రయోగ విషయాలను అభ్యసించారు. విజయవాడలో శ్రీ కామాక్షీదేవి పూజాపీఠమ్ స్థాపించారు. పురోహితులుగా సుమారు నాలుగు దశాబ్దాలపాటు సేవలు అందించారు. విశ్వకర్మజ్యోతి అనే మాసపత్రికను పదహారేళ్ళు నడిపారు. నాలుగు దశాబ్దాల పౌరోహిత్య ప్రయాణంలో ఐదువందలకు పైగా ప్రతిష్ఠా కార్యక్రమాలను నిర్వహించారు. దేశమంతటా అనేక యజ్ఞయాగాది కార్యక్రమాలకు ప్రధాన ఆధ్వర్యం వహించారు. ఆంధ్రరాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ గౌరవాధ్యక్షులుగా 10 సంవత్సరాలు, అధ్యక్షులుగా 20 సంవత్సరాలపాటు సేవలందించారు. వీరి పాండిత్యానికి సమాజానికి వీరు చేసిన వైదికసేవకు అనేక సువర్ణహస్త ఘంటాకంకణాలు, సువర్ణ యజ్ఞోపవీతం, సువర్ణ అంగులీయక సన్మానాలెన్నో జరిగాయి. 2015లో వీరు శిల్పకళాభారతి, కందుకూరి యామబ్రహ్మయాచార్య శిల్పవాఙ్మయపీఠం సంస్థలను స్థాపించారు. ఆగమ, వాస్తు, శిల్పసంబంధమైన గ్రంథాలను ప్రచురించి విశ్వకర్మ సంప్రదాయ సాహిత్యాన్ని ఎల్లెడలా ప్రచారం చేశారు. కడపజిల్లా కందిమల్లయ్యపల్లె బ్రహ్మంగారిమఠంలో వైదిక కార్యక్రమాలకు ప్రధాన ఆధ్వర్యునిగా సేవలందించారు. మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామివారి ప్రియశిష్యులుగా వారి సేవలో తరించి 06-05-2021 న బ్రహ్మైక్యం చెందారు. వీరి ఆశయాలను వీరి కుమారుడు కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య నెరవేరుస్తున్నారు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

పీఠిక

అవ్యక్తుడైన పరమేశ్వరుని స్వరూపం సృష్ట్యాదిలో నాద, బిందు, కళలనే మూడు రూపాలను ధరించింది. వీటిలో నాదం ఓంకార రూపంగా, బిందువు లింగరూపంగా, కళ విగ్రహరూపం ధరిస్తూ ఇవి మూడూ అవినాభావసంబంధాన్ని కలిగి ఉన్నాయి.

వీటిలో ప్రపంచ సృష్టి క్రమంలో కళ ముఖ్యరూపంగా సర్వవ్యాపకమూ, వ్యక్తావ్యక్తమై ఉన్నది. ఈ ప్రకారంగా సృష్టికి మూలమైన కళ శిల్పమని ప్రసిద్ధి పొందింది.

కళ అనే శబ్దం చంద్రుని పదహారవభాగానికి, కంటి రెప్పను పద్దెనిమిది సార్లు ఆడించినదానికి, కాంతి,విద్య,చిత్రం, రజోగుణం,కాలభేదం,వడ్డీ,శుక్లం, అవ్యక్తమధురధ్వని మొదలైనవాటికి పర్యాయపదంగా ఉపయోగిస్తున్నా..." కళాశిల్పే" " కళాంశమాత్రే శిల్పాదౌ" " శిల్పం కర్మకలాదికం " అనే నిఘంటు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రమాణాలు అనేకం ఉండటం వలన కళాశబ్దం శిల్పానికి విశేషవాచ్యంగా ఉపయోగంలో అలాగే ఉంది.

పైగా శిల్పంతో ఐహిక,ఆముష్మికఫలాలు, ప్రాపంచిక భోగభాగ్యసాధనలు, మోక్షహేతువైన సగుణోపాసనాసాధనం సిద్ధింపజేయుటవలన శిల్పం మానవ జీవితంలో ఎంత ముఖ్యమైనదో స్పష్టమౌతోంది.

ఇంతటి శిల్పం మహత్తును ఎరిగిన మన భారతీయ మహర్షులు, చక్రవర్తులు,రాజాధిరాజులు శిల్పకళకు ఎంటి ముఖ్యత్వాన్నిచ్చారన్నదానికి నేడు మనకు కనిపిస్తున్న శిల్పశాస్త్ర గ్రంథాలు, గుళ్ళు,గోపురాలు, రాజభవనాలు, నగరాలు, గ్రామాలు సజీవ సాక్ష్యాలు. ఇంతటి మహత్తరమైన శిల్పకళ నేడు భరతభూమిపై నామావశేషంగా మిగలడం మన దౌర్భాగ్యం. అందరూ స్వాతంత్ర్యం కోరుతూ ఉద్యమిస్తున్న ఈ వేళ సర్వతంత్ర స్వతంత్రమైన శిల్పశాస్త్రాన్ని బయటకు తెచ్చి అందరూ శిల్పకళామృతపానం చేసి సౌభాగ్యాన్ని పొందాలనే సదుద్దేశంతో శిల్పాదర్శ (శిల్పదీపిక) అనే ఈ చిన్న పుస్తకాన్ని శిల్పవిద్యార్థుల కోసం రచించబడింది. ఈ గ్రంథం శాస్త్రీయ శిల్పకళాభిమానులకు అత్యంత ఉపయోగకరమైనది. ఉపనయనాది వైదికసంస్కారంతో ద్విజత్వం ఎలా లభిస్తుందో, మంత్రి పూరితమైన జలం ఎలా తీర్థం అవుతుందో, అలాగే శిల్పశాస్త్ర సంస్కారములతో సకల వస్తువులు పూజ్యతను పొంది సత్ఫలితాలను ఇస్తున్నాయి. శిల్పశాస్త్రప్రమాణం లేకుండా నిర్మించబడిన వస్తువులతో దుష్ఫలితాలు కలిగి మానవులకు ధర్మగ్లాని కలుగుతుంది.

అందువలన శిల్పులు గురుముఖంగా శిల్పశాస్త్ర సంస్కారాన్ని పొంది, శిల్పానికి సహకారమైన సంస్కృతం, జ్యోతిషం, గణితం, రససిద్ధాంత శాస్త్రాల పరిచయం పొంది లోకహితం కోరి శిల్పకర్మను చేసి ప్రజలకు పురుషార్థాలను కలిగించి కృతార్థులవ్వాలని ఆశిస్తున్నాను. ఈ గ్రంథ రచనకు మయవాస్తు, శిల్పరత్నం, రాజవల్లభం, సనత్కుమారవాస్తు మొదలైన గ్రంథాల నుండి ప్రమాణాలను సంగ్రహించాను. ఆస్తికమహనీయులు, శిల్పవిద్యా జిజ్ఞాసువులు ఈ గ్రంథం ద్వారా సహాయాన్ని పొంది శిల్పశాస్త్రపోత్సాహానికి తోడ్పడతారని ఆశిస్తున్నాను.

- శ్రీ జగద్గురు శిల్పసిద్ధాంతి
శ్రీ శ్రీ సిద్ధలింగస్వామి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కైమోడ్పులు

శిల్పకళాభారతి సంస్థ మనుగడకు ప్రచురణలకు సదస్సులకు ఇతోధికంగా సహాయ సహకారాలు అందిస్తున్న

భువనేశ్వరి పీఠం పీఠాధిపతి
శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ స్వామివారు

మహామహోపాధ్యాయ
శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠ ఆస్థాన కవి
డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు గారు

ఆదిశంకరాచార్య వేదోద్ధరణ పీఠం వ్యవస్థాపకులు
శ్రీ పడకంట్ల వెంకటాచార్య గురుకుల్ గారు హైదరాబాద్

శతాబ్ది పంచాంగ రచయిత **శివశ్రీ బుట్టే వీరభద్ర దైవజ్ఞ** గారు రాజమహేంద్రవరం,

టిటిడి శిల్పకళాశాల వైస్ ప్రిన్సిపాల్ **శ్రీ పాలకొండ విశ్వరూపాచారి** గారు తిరుపతి

స్థాపత్యవేద రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు
స్థాపత్యవేద సమ్రాట్ సమతామూర్తి – స్వర్ణగిరి రూపకర్త
శ్రీమాన్ డి.ఎన్.వి.ప్రసాద్ స్థపతి గారు హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ పురోహితపరిషత్ అధ్యక్షులు
బ్రహ్మశ్రీ ఆరికట్ల గోవర్ధనశాస్త్రి విజయవాడ

ధ్వన్యనుకరణ చక్రవర్తి – కళారత్న
బ్రహ్మశ్రీ భవిరి రవిగారు విజయవాడ

బెంగళూరు వాస్తవ్యులు ధార్మికులువేదపోషకులు
శ్రీ తిరువళ్ళూరు వెంకట సుబ్బారావు శ్రీమతి రాధాదేవిగార్లు

బెంగళూరు వాస్తవ్యులు గురుతుల్యులు
బ్రహ్మశ్రీ అద్దంకి ఫణి సంజీవ వరద స్థాపక్ గారు

బెంగళూరు వాస్తవ్యులు
శ్రీ గన్నే నాగబ్రహ్మచార్యులు గారు

అచ్చులాపూర్ వాస్తవ్యులు, వేదపండితులు
శ్రీ అప్పాల శ్యామ ప్రణీత శర్మ అవధాని గారు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విషయసూచిక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిల్పదీపిక

సంప్రదాయశిల్పశాస్త్రాధ్యయనానికి తొలి అడుగు

|| మంగళాచరణం ||

జన్మస్థేమలయా అశేషజగతాం యచ్ఛిల్పతో యో వశీ |
సృష్టేష్వంతరనుప్రవిశ్య యమయన్ కర్మాధిపః శిల్పకృత్ ||
ఆస్తే యస్య శరీరమచ్ఛముదితం శ్రీ శిల్పరూపం పరం |
శ్రీమచ్ఛిల్పివరం పరాత్పరతరం సర్వేశ్వరం తం స్తుమః || 1 ||

యచ్ఛిల్పతః - ఏ పరమేశ్వరుని శిల్పకళతో
అశేషజగతాం - సమస్తప్రపంచాదుల
జన్మస్థేమలయా - సృష్టి స్థితి లయలు జరుగుతాయో
యః వశీ - ఏ సర్వేశ్వరుడు సకల ఇంద్రియాలను వశపరుచుకున్నాడో
యః స్వసృష్టేషు - ఏ సర్వేశ్వరుడు తనచే సృష్టించబడిన వస్తువుల
అంతః అనుప్రవిశ్య - లోపలికి ప్రవేశించి
యమయన్ ఆస్తే - నియమనం పొంది ఉన్నాడో
యః సర్వేశ్వరః కర్మాధిపః - ఏ సర్వేశ్వరుడు సమస్త ప్రాణి కర్మలకు అధిపతియో
యః శిల్పకృత్ - ఏ సర్వేశ్వరుడు శిల్పశాస్త్రకర్తయో
యస్య - ఏ పరమేశ్వరుడు
స్వచ్ఛం శరీరం - నిర్మలమైన శరీరంతో
శ్రీ శిల్పరూపం పరం - శ్లాఘనీయమైన శిల్పస్వరూపుడై శ్రేష్ఠమై
ఉదితం - చెప్పబడ్డాడో
తం - అంతటి
శ్రీమచ్ఛిల్పివరం - సంపన్నమైన సమస్త శిల్పులలో శ్రేష్ఠుడైన
పరాత్పరతరం - మహదాది తత్త్వాలకంటే ఉత్కృష్టుడైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వేశ్వరం - సర్వేశ్వరుని

స్తుమః - స్తుతిస్తున్నాను

ఏ పరమేశ్వరుని శిల్పకళతో సమస్త ప్రపంచాదుల సృష్టి స్థితి లయలు జరుగుతాయో, ఏ సర్వేశ్వరుడు సకల ఇంద్రియాలను వశపరుచుకున్నాడో, ఏ సర్వేశ్వరుడు తనచే సృష్టించబడిన వస్తువుల లోపలికి ప్రవేశించి నియమనం పొంది ఉన్నాడో, ఏ సర్వేశ్వరుడు సమస్త ప్రాణికర్మలకు అధిపతియో, ఏ సర్వేశ్వరుడు శిల్పశాస్త్రకర్తయో, ఏ పరమేశ్వరుడు నిర్మలమైన శరీరంతో శ్లాఘనీయమైన శిల్పస్వరూపుడై శ్రేష్ఠమై చెప్పబడ్డాడో, అంతటి సంపన్నమైన సమస్త శిల్పులలో శ్రేష్ఠుడైన మహదాది తత్త్వాలకంటే ఉత్కృష్టుడైన సర్వేశ్వరుని స్తుతిస్తున్నాను.

|| గ్రంథాశయం ||

శిల్పశాస్త్ర ప్రవేశేచ్ఛు బాలోపకృతిముద్దిశన్ |
శిల్ప సంగ్రహణీం వక్ష్యే లలితేన పథా ముదా|| 2 ||

శిల్పశాస్త్ర ప్రవేశేచ్ఛు - శిల్పశాస్త్రాధ్యయనంలోకి ప్రవేశించాలనుకునే

బాలోపకృతిం - బాలకులకు ఉపకరించాలనే

ఉద్దిశన్ - ఉద్దేశంతో

ముదా - సంతోషంతో

లలితేన పథా - సరళమైన మార్గంలో

శిల్పసంగ్రహణీం - శిల్పశాస్త్రవిషయాలను సంగ్రహంగా బోధించు ఈ గ్రంథాన్ని

వక్ష్యే - చెబుతున్నాను

శిల్పశాస్త్రాధ్యయనంలోకి ప్రవేశించాలనుకునే బాలకులకు ఉపకరించాలనే ఉద్దేశంతో సంతోషంతో సరళమైన విధానంలో శిల్పశాస్త్రవిషయాలను సంగ్రహంగా బోధించు ఈ గ్రంథాన్ని చెబుతున్నాను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

|| గ్రంథమహత్త్వం ||

అల్పేపి గ్రంథరత్నేస్మిన్ దర్పణే యద్వదీక్ష్యతే |
నికురుంబః పదార్థానాం తద్వచ్ఛిల్పార్ణవో మహాన్ || 3 ||

దర్పణే అల్పేపి - అద్దం చిన్నదైనా
యద్వత్ - ఎలా
పదార్థానాం - వస్తువుల
నికురుంబః - సముదాయం
ఈక్ష్యతే - కనిపిస్తుందో
తద్వత్ - అలాగే
అస్మిన్ గ్రంథరత్నే అల్పేపి - ఈ చిన్న గ్రంథరత్నంలో కూడా
మహాన్ శిల్పార్ణవః - అతిపెద్ద శిల్పసముద్రం
ఈక్ష్యతే - కనబడుతుంది

అద్దం చిన్నదైనా ఎలా వస్తువుల సముదాయం కనిపిస్తుందో అలాగే ఈ చిన్న గ్రంథరత్నంలో కూడా అతిపెద్ద శిల్పసముద్రం కనబడుతుంది.

|| అథాచార్యవరణం ||

గ్రామాదికం వా నృగృహాదికం వా
వాప్యాదికం వా విబుధాలయం వా ||
యః కర్తుమిచ్ఛత్యథ సంవృణీత |
స్వకం గురుం శిల్పివరం స తత్ర || 4 ||

యః - ఎవరు
గ్రామాదికం వా - గ్రామం మొదలైనవి కానీ
నృగృహాదికం వా - మానవుల గృహాలు మొదలైనవి కానీ
వాప్యాదికం వా - బావి మొదలైనవి కానీ
విబుధాలయం వా - దేవాలయం కానీ
కర్తుమిచ్ఛతి - నిర్మించడానికి ఇష్టపడతాడో
సః - అతడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అథ - అనంతరం
తత్ర - వాటిని నిర్మించే కార్యంలో
స్వకం గురుం - తన గురువైన
శిల్పివరం - శిల్పి శ్రేష్ఠుడిని
సంవృణీత - భక్తి శ్రద్ధా సంపన్నుడై ప్రార్థించాలి.

ఎవరు గ్రామం మొదలైనవి, మానవుల గృహాలు, బావులు, దేవాలయాలు నిర్మించడానికి ఇష్టపడతాడో అతడు ముందుగా వాటిని నిర్మించేకార్యంలో తన గురువైన శిల్పిశ్రేష్ఠుడిని భక్తి శ్రద్ధలతో ప్రార్థించాలి.
ప్రార్థించబడు గురువు ఎలా ఉండాలనే విషయం చెప్తున్నారు.

|| అథాచార్య లక్షణం ||

విప్రః కులీనః కృతసంస్కృతౌఘః |
స్వధీతవేదాగమతత్త్వవేత్తా ||
వర్ణాశ్రమాచారపరోధిదీక్షో |
దక్షస్తపస్వీ గురురాస్తికోస్తు ||

విప్రః - బ్రహ్మజ్ఞానీ
కులీనః - శ్రేష్ఠ కులజుడు
కృత సంస్కృతౌఘః - ఉపనయనాది సంస్కారవంతుడు
స్వధీతవేదాగమతత్త్వవేత్తా - వేద–ఆగమాలను చక్కగా అధ్యయనం చేసి వాటి తత్త్వాలను తెలిసినవాడు
వర్ణాశ్రమాచారపరః - వర్ణాశ్రమధర్మాలలో నిష్ఠ వహించినవాడు
అధిదీక్షితః - జ్ఞానదీక్షను పొందినవాడు
దక్షః - సమర్థుడు
తపస్వీ - తపోనిష్ఠ కలిగినవాడు
ఆస్తికః - పుణ్యం పాపం పరలోకం మొదలైన ధర్మాలను నమ్మేవాడు
గురుః అస్తు - గురువు అవుతాడు
బ్రహ్మజ్ఞానీ, శ్రేష్ఠమైన కులంలో పుట్టినవాడు, ఉపనయనాది సంస్కారవంతుడు, వేదములు –ఆగమాలను చక్కగా అధ్యయనం చేసి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాటి తత్త్వాలను ఎరిగినవాడు, వర్ణాశ్రమధర్మాలలో నిష్ఠ వహించినవాడు, జ్ఞానదీక్షను పొందినవాడు, సమర్థుడు, తపోనిష్ఠ కలిగినవాడు, పుణ్యం పాపం పరలోకం మొదలైన ధర్మాలను నమ్మేవాడు గురువు అవుతాడు.

పూర్వం స్థపతిరిష్టవ్యః శిల్పశాస్త్ర విశారదః |
తథైవ శిల్పశాస్త్రజ్ఞో యుక్తః స్వాచార లక్షణైః || 6 ||

స్థాపకోపి వృతః కర్త్రా వాస్తుకర్మ సమాచరేత్ |
తాభ్యాముభాభ్యాం ప్రారబ్ధం విమానం వాన్యదేవ వా || 7 ||

పూర్వం - మొదట
శిల్పశాస్త్ర విశారదః - శిల్పశాస్త్రంలో సమర్థుడైన
స్థపతి - స్థపతి (శిల్పాచార్యుడు)
కర్త్రా -యజమానిచే
ఇష్టవ్యః - పూజించబడాలి
తథైవ - అలాగే
స్వాచారలక్షణైః యుక్తః - పూర్వ ఆచార లక్షణాలతో కూడిన
శిల్పశాస్త్రజ్ఞః - శిల్పశాస్త్రజ్ఞుడైన
స్థాపకోపి వృతః - స్థాపకుడు కూడా ప్రార్థించబడినవారై
(స్థపతి – స్థాపకుడు కలిపి)
వాస్తుకర్మ సమాచరేత్ - వాస్తుకర్మను జరుపవలెను
తాభ్యాముభాభ్యాం - ఆ ఇద్దరిచే
ప్రారబ్ధం - ప్రారంభించబడిన
విమానం వా - విమానం గానీ
అన్యదేవ వా - మరో విధమైన ఏ గృహకర్మ ఐనా అవన్నీ
ఆసమా - పూర్తి అయ్యేంత వరకూ
తాభ్యామేవ నిష్పావ్యం - వారితోనే జరగాలి

మొదట శిల్పశాస్త్రంలో సమర్థుడైన స్థపతి (శిల్పాచార్యుడు) యజమానిచే పూజించబడాలి. అలాగే పూర్వ ఆచార లక్షణాలు కలిగిన శిల్పశాస్త్రజ్ఞుడైన

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్థాపకుడు కూడా ప్రార్థించబడినవారై (స్థపతి – స్థాపకుడు కలిపి) వాస్తుకర్మను జరుపవలెను.

ఆ ఇద్దరిచే ప్రారంభించబడిన విమానం, ఆలయం, ఏ విధమైన ఏ గృహకర్మ ఐనా అవన్నీ పూర్తయ్యేంత వరకూ వారిద్దరితోనే (స్థపతి – స్థాపకుడు) జరగాలి.

నిష్పాద్యమాసమాప్తేః స్యాత్ తాభ్యామేవ హి నేతరైః |
తయోరభావే తత్పుత్రైః శిష్యైర్వా కర్మతత్పరైః || 8 ||

తాభ్యామేవ - వారిద్దరిచేతనే
ఆసమాప్తేః - సమాప్తమయ్యేంతవరకూ
నిష్పాద్యం స్యాత్ - అది జరగాలి
ఇతరైః - ఇతరులచే
న హి నిష్పాద్యం - జరగకూడదు
తయోరభావే - వారిద్దరూ లేకపోతే
కర్మతత్పరైః తత్పుత్రైః - శిల్పకర్మతత్పరులైన వారి పుత్రులచే
వా - లేక
కర్మతత్పరైః - శిల్పకర్మతత్పరులైన
శిష్యైః - శిష్యుల ద్వారా
నిష్పాద్యం - జరుపవలెను

వారిద్దరిచేతనే సమాప్తమయ్యేంతవరకూ ఆ నిర్మాణం జరగాలి. ఇతరులచే జరగకూడదు. వారిద్దరూ లేకపోతే శిల్పకర్మ ఝుతత్పరులైన వారి పుత్రులచే లేక శిల్పకర్మతత్పరులైన శిష్యుల ద్వారా జరుపవలెను.

|| స్థపతి లక్షణం ||

స్థపతిః స్థాపనార్హః స్యాత్ సర్వశాస్త్ర విశారదః |
న హీనాంగోతిరిక్తాంగో ధార్మికస్తు దయాపరః || 9 ||

స్థపతిః స్థాపనార్హ స్యాత్ - ఎవరు గృహ, దేవాలయ, దేవతా విగ్రహాలను స్థాపన చేయుటకు అర్హత ఉన్నవాడో అతడు స్థపతి అని పిలువబడతాడు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వశాస్త్ర విశారదః - అతడు సకల శాస్త్రాల్లో నిపుణుడై ఉండవలెను.
న హీనాంగః నాతిరిక్తాంగః - స్థపతి అంగహీనుడిగా, అధికాంగుడిగా ఉండకూడదు
తు - అయితే
ధార్మికః దయాపరః - ధార్మికుడు దయాపరుడు అయ్యి ఉండవలెను.

ఎవరికి గృహ, దేవాలయ,దేవతావిగ్రహాలను స్థాపన చేయుటకు అర్హత ఉన్నదో అతడు స్థపతి. అతడు సకల శాస్త్రాల్లో నిపుణుడై ఉండవలెను. స్థపతి అంగహీనుడిగా, అధికాంగుడిగా ఉండకూడదు. ధార్మికుడు, దయాపరుడు అయ్యి ఉండవలెను.

అమాత్సర్యోనసూయశ్చ తాంత్రికః స్వభిజాతవాన్ |
గణితజ్ఞః పురాణజ్ఞః ఆనందశ్చాప్యలుబ్ధకః|| 10 ||

అమాత్సర్యః అనసూయశ్చ - అహంకారం లేనివాడు, అసూయారహితుడు
తాంత్రికః స్వభిజాతవాన్ - తంత్రశాస్త్ర నిపుణుడూ, సత్కులప్రసూతుడు
గణితజ్ఞః పురాణజ్ఞః - గణితం, పురాణం తెలిసినవాడు
ఆనందః - సంతుష్టుడు
అలుబ్ధకః - లోభం లేనివాడై ఉండవలెను

అహంకారం లేనివాడు, అసూయారహితుడు, తంత్రశాస్త్ర నిపుణుడూ, సత్కులప్రసూతుడు, గణితం, పురాణం తెలిసినవాడు, సంతుష్టుడు,లోభం లేనివాడై ఉండవలెను

చిత్రజ్ఞః సర్వదేశజ్ఞః సత్యవాదీ జితేంద్రియః |
అరోగీ చాప్రమాదీ చ సప్త వ్యసనవర్జితః || 11 ||

చిత్రజ్ఞః - చిత్రకళ తెలిసినవాడు
సర్వదేశజ్ఞః - సకల దేశాల ఆచారాలు ఎరిగినవాడు
అరోగీ - రోగరహితుడు
అప్రమాదీ చ - సరైన నడవడిక కలవాడు
సత్యవాదీ - సత్యం పలుకువాడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జితేంద్రియః - ఇంద్రియనిగ్రహం కలవాడు
సప్త వ్యసనవర్జితః - సప్తవ్యసనాలు లేనివాడు .
చిత్రకళ తెలిసినవాడు, సకల దేశాల ఆచారాలు ఎరిగినవాడు, రోగరహితుడు, సరైన నడవడిక కలవాడు, సత్యం పలుకువాడు, ఇంద్రియనిగ్రహం కలవాడు, సప్తవ్యసనాలు లేనివాడై ఉండవలెను. (జూదం, వేట, పగటినిద్ర, స్త్రీ చింత, పరదూషణ, గీతాసక్తి, అసూయ ఇవి సప్త వ్యసనాలు)

|| సూత్రగ్రాహీ లక్షణం ||

సునామా దృఢబంధుశ్చ వాస్తువిద్యాబ్ధి పారగః |
స్థపతేస్తస్య శిష్యో వా సూత్రగ్రాహీ సుతోథ వా || 12 ||

సునామా - మంచి పేరున్నటువంటి
దృఢబంధుశ్చ - శిల్పశాస్త్రంలో పరిశ్రమ చేసిన బంధువులున్నవాడు
వాస్తువిద్యాబ్ధి పారగః - వాస్తుశాస్త్ర సముద్రాన్ని దాటినవాడు
తస్యస్థపతేః శిష్యోవా - ఆ స్థపతి శిష్యుడు గానీ
అథవా సుతః - లేక అతని పుత్రుడు
సూత్రగ్రాహీ - సూత్రాన్ని ధరించినవాడవ్వాలి.

మంచి పేరున్నటువంటి, శిల్పశాస్త్రంలో పరిశ్రమ చేసిన బంధువులున్నవాడు, వాస్తుశాస్త్ర సముద్రాన్ని దాటినవాడు, ఆ స్థపతి శిష్యుడుగానీ, లేక అతని పుత్రుడు సూత్రాన్ని ధరించినవాడు సూత్రగ్రాహి అవ్వాలి.
స్థపతి – స్థాపకుల లక్షణాలను ముగించి, ఇకపై తక్షక – వర్ధకి లక్షణాలు చెప్పబడ్డాయి.

స్థపత్యాజ్ఞానుసారీ చ సర్వకర్మవిశారదః |
సూత్ర దండప్రమాణజ్ఞో మానోన్మానప్రమాణవిత్ || 13 ||

సః - ఆ సూత్రగ్రాహి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

CENTRE FOR SHAIVA STUDIES Puducherry

స్థపత్యాజ్ఞానుసారీచ - స్థపతి ఆజ్ఞానుసారం నడుచువాడై
సర్వకర్మవిశారదః - సమస్త శిల్పకర్మనూ తెలిసినవాడై
సూత్రదండప్రమాణజ్ఞః - **సూత్ర** - దండ ప్రమాణాన్ని తెలిసినవాడై
మానోన్మానప్రమాణవిత్ - మానం(భూమి కొలత) ఉన్మానం (ఎత్తు కొలత) ఈ రెండు ప్రమాణాలనూ తెలిసినవాడై ఉండవలెను.

ఆ సూత్రగ్రాహి స్థపతి ఆజ్ఞానుసారం నడుచువాడై, సమస్త శిల్పకర్మనూ తెలిసినవాడై, సూత్ర – దండ ప్రమాణాన్ని తెలిసినవాడై,మానం(భూమి కొలత) ఉన్మానం (ఎత్తు కొలత) ఈ రెండు ప్రమాణాలనూ తెలిసినవాడై ఉండవలెను.

|| తక్షక లక్షణమ్ ||

తక్షణాత్ స్థూలసూక్ష్మాణాం తక్షకః సతు కీర్తితః |
మృత్కర్మజ్ఞో గుణీ శక్తః సర్వకర్మస్వతంత్రకః || 14 ||

స్థూలసూక్ష్మాణాం తక్షణాత్ - స్థూల సూక్ష్మ(హెచ్చు తగ్గులు) ములను చెక్కి సరి చేయుటవలన

స తు - అతడు

తక్షకః కీర్తితః - తక్షకుడని పిలువబడుతున్నాడు ఇతడు,
మృత్కర్మజ్ఞః - మట్టితో చేయు పని తెలిసినవాడు
గుణీ శక్తః - గుణాఢ్యుడూ, శక్తిమంతుడు
సర్వకర్మస్వతంత్రకః - సమస్త కర్మలను స్వతంత్రంగా చేయతగిన శక్తి గలవాడు

స్థూల సూక్ష్మ(హెచ్చు తగ్గులు)ములను చెక్కి సరి చేయుటవలనఅతడుతక్షకుడని పిలువబడుతున్నాడు ఇతడు మట్టితో చేయు పని తెలిసినవాడుగుణాఢ్యుడూ, శక్తిమంతుడు సమస్త కర్మలను స్వతంత్రంగా చేయతగిన శక్తి గలవాడై ఉండవలెను.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

|| వర్ధకి లక్షణమ్ ||

గురుభక్తః సదా హృష్టః స్థపత్యాద్యనుగః సదా |
తక్షితాణాం తక్షకేణాప్యుపర్యుపరి యుక్తితః || 15 ||

గురుభక్తః - గురుభక్తుడు
సదా హృష్టః - సర్వదా సంతుష్టుడు
సదా స్థపత్యాద్యనుగః - ఎల్లప్పుడూ స్థపతి మొదలైనవారిని అనుసరించి నడుచువాడు
తక్షకేణ తక్షితానామపి - తక్షకుడిచే సరి చేయించినా కూడా
యుక్తితః - యుక్తితో
ఉపర్యుపరి - పైపైన

గురుభక్తుడు, సర్వదా సంతుష్టుడు, ఎల్లప్పుడూ స్థపతి మొదలైనవారిని అనుసరించి నడుచువాడు, తక్షకుడిచే సరి చేయించినా కూడా యుక్తితో పైపైన

వృద్ధికృత్ వర్ధకిః ప్రోక్తః సూత్రగ్రాహ్యనుగః సదా |
ఏభిర్వినాపి సర్వేషాం కర్మకర్తుం న శక్యతే ||
తస్మాదేతత్ సదా పూజ్యః స్థపత్యాదిచతుష్టయమ్ || 16 ||

వృద్ధికృత్ - వృద్ధి చేయువాడు
వర్ధకిః ప్రోక్తః - వర్ధకి అని పిలువబడతాడు
సః - అతడు
సదా సూత్రగ్రాహ్యనుగః - ఎల్లప్పుడూ సూత్రగ్రాహిని అనుసరించి నడిచేవాడై ఉండవలెను.
సర్వేషామపి కర్మ - సమస్త గృహాదుల శిల్పకర్మలను
ఏభిర్వినా- ఈ నలుగురు లేకుండా
కర్తుం న శక్యతే - చేయ వీలుకాదు
తస్మాత్ - అందువలన
ఏతత్ స్థపత్యాది చతుష్టయం - ఈ స్థపతి స్థాపక తక్షక వర్ధకి అనే నలుగురి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సముదాయం

సదా పూజ్యం - సర్వదా పూజనీయులు

వృద్ధి చేయువాడు వర్ధకి అని పిలువబడతాడు. అతడు ఎల్లప్పుడూ సూత్రగ్రాహిని అనుసరించి నడిచేవాడై ఉండవలెను. సమస్త గృహాదుల శిల్పకర్మలనుఈ నలుగురు లేకుండా చేయ వీలుకాదు. అందువలన ఈ స్థపతి స్థాపక తక్షక వర్ధకి అనే నలుగురి సముదాయం సర్వదా పూజనీయులు. ఎల్లప్పుడూ ఆదరించతగినవారు.

|| అథ మానసాధనం ||

పరమాణురితి ప్రోక్తో యోగినాం దృష్టి గోచరః |
త్రసరేణురష్టభిః స్యాత్ తైరేవ పరమాణుభిః || 17 ||

పరమాణురితి ప్రోక్తః - పరమాణువని చెప్పబడినది
యోగినాం దృష్టిగోచరః - యోగుల దృష్టికి మాత్రమే గోచరించేది
తైరేవ అష్టభిః పరమాణుభిః - పూర్వోక్త పరమాణువులు ఎనిమిది కలిస్తే
త్రసరేణుఃస్యాత్ - త్రసరేణువని చెప్పబడింది.

పరమాణువు యోగుల దృష్టికి మాత్రమే గోచరించేది.
ఆ పరమాణువులు ఎనిమిది కలిస్తే ఒక త్రసరేణువని చెప్పబడింది.

తదష్టభిస్తు వాలాగ్రం లీక్షా వాలాగ్రకాష్టభిః |
లీక్షాష్టభిస్తు యూకాస్యాజ్జూకాష్టగుణితో యవః || 18 ||

తదష్టభిస్తు వాలాగ్రం- ఆ త్రసరేణువులు ఎనిమిది కలిస్తే ఒక వాలాగ్రమవుతుంది
వాలాగ్రాష్టభిః లీక్షాస్యాత్ - ఎనిమిది వాలాగ్రములు కూడి ఒక లీక్షా అనబడుతుంది
లీక్షాష్టభిస్తు యూకాస్యాత్ - ఎనిమిది లీక్షా కలిస్తే ఒక యూకా అనబడుతుంది
యూకాష్టగుణితో యవః - ఆ యూకా ఎనిమిది కలిస్తే ఒక యవ.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆ త్రసరేణువులు ఎనిమిది కలిస్తే ఒక వాలాగ్రమవుతుంది. ఎనిమిది వాలాగ్రములు కూడి ఒక లీక్షా, ఎనిమిది లీక్షలు కలిస్తే ఒక యూకా, ఆ యూకాలు ఎనిమిది కలిస్తే ఒక యవ.

యవోదరైః షడ్గుణైర్వా సప్తభిర్వాధమాదికం
క్రమాదష్ట గుణైర్వాథ మానాంగులమితిస్మృతం || 19 ||

షడ్గుణై యవోదరైః - ఆ యవలు ఆరు కలిస్తే
అధమమానాంగులం - అధమ మానాంగులమనీ
సప్తభిః యవోదరైః - ఏడు యవలు చేరి
మధ్యమ మానాంగులం - మధ్యమ మానాంగులమనీ
అష్ట గుణితైః యవోదరైః - ఎనిమిది యవల మానం కలిసి
ఉత్తమ మానాంగులం - ఉత్తమ మానాంగులమనీ
ఇతి స్మృతం - చెప్పబడింది

ఆ యవలు ఆరు కలిస్తే అధమ మానాంగులమనీ, ఏడు యవలు చేరి మధ్యమ మానాంగులమనీ, ఎనిమిది యవల మానం కలిసి ఉత్తమ మానాంగులమనీ మహర్షులచే బోధించబడింది.

శ్వేతశాలీ మహాశాలీ రక్తశాలీ తథైవ చ |
సౌగంధీ హేమశాలీ చ శాలీ పంచవిధా స్మృతా || 20 ||

శ్వేతశాలీ - తెల్లవడ్లు
మహాశాలీ - లావు వడ్లు
రక్తశాలీ - ఎరుపు వడ్లు
సౌగంధీ హేమశాలీ చ - సుగంధ – బంగారు వర్ణపు వడ్లని
శాలీ పంచవిధా స్మృతా - వడ్లు ఐదు రకాలు చెప్పబడ్డాయి.

తెల్లవడ్లు, లావు వడ్లు, ఎరుపు వడ్లు, సుగంధవడ్లు, బంగారు వర్ణపు వడ్లని, వడ్లు ఐదురకాలని మహర్షులచే నిరూపించబడ్డాయి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

క్షుణ్ణే సితా స్మృతా శాలీ రక్తో వ్రీహిరుదాహృతః |
తాసాముదరవిస్తారైరపి మానాంగులం స్మృతం || 21 ||

క్షుణ్ణేసతి సితా శాలీ - పొట్టు తీసిన తర్వాత తెల్లబియ్యం అని
స్మృతా - చెప్పబడుతుంది
రక్తః వ్రీహిః ఉదాహృతః - ఎర్రగా ఉంటే వ్రీహి అంటారు.
తాసాం ఉదర విస్తారైః అపి - ఆ వడ్ల మధ్యభాగం మందం బట్టి కూడా
మానాంగులం - మానాంగులమని
స్మృతం - చెప్పబడుతుంది.

పొట్టు తీసిన తర్వాత అది తెల్లబియ్యం అని చెప్పబడుతుంది. ఎర్రగా ఉంటే వ్రీహి అని చెప్పబడుతుంది. ఆ వడ్ల మధ్యభాగం మందం బట్టి కూడా మానాంగులమని పరిగణించబడుతున్నది.

శాల్యాయతైస్త్రిభిస్తైశ్చ సార్ధైస్తైర్వేదసమ్మితైః
మానాంగులో న చాప్యేవ కనిష్ఠాదీని కల్పయేత్ || 22 ||

తైః సార్ధైః త్రిభిః - ఆ మూడున్నర లేక
వేదసమ్మితైః - నాల్గు సంఖ్యగల
శాల్యాయతైః - వడ్లగింజ పొడవుతో
మానాంగులః - ఒక మానాంగులం
ఏవం - ఇలా
కనిష్ఠాదీని - దీనికంటే తక్కువ ప్రమాణాలను
న చ కల్పయేత్ - కల్పించకూడదు

ఆ మూడున్నర లేక నాల్గు సంఖ్యగల వడ్లగింజ పొడవుతో ఒక మానాంగులం ఏర్పడుతుంది. ఇలా దీనికంటే తక్కువ కొలతను తీసుకోకూడదు.
అంటే అంగుల ప్రమాణాన్ని కొలతలకు ఆదిగా భావించాలి.

రక్తశాల్యాయతం తేషు ద్విగుణం వా త్రిమాత్రకం |
చతుస్త్రింశద్విధం దృష్టమేవం మానాంగులం బుధైః || 23 ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తేషు - అంగులమానంలో
రక్తశాల్యాయతం - ఎర్రవడ్లగింజ ప్రమాణం
ద్విగుణం- రెండు రెట్లు
వా - లేక
త్రిమాత్రకం - మూడు రెట్లు
ఏవం - ఈ విధంగా
మానాంగులం - అంగుల ప్రమాణం
బుధైః - విద్వాంసులచే
చతుస్త్రింశద్విధం - ముప్పైనాలుగు విధాలుగా
దృష్టం - కనబడుతోంది

శాలిభేదంతో అంగులమానం కూడా మారుతుంది. ఎర్రవడ్లగింజ ప్రమాణం రెండురెట్లు లేక మూడురెట్లు అవుతుంది. ఈ విధంగా అంగులప్రమాణం విద్వాంసులచే ముప్పైనాలుగు విధాలుగా కనబడుతోంది.

తద్భర్తుర్దక్షిణకర మధ్యమా మధ్యపర్వణః |
దైర్ఘ్యం మాత్రాంగులం శ్రేష్ఠం నీచం తద్వ్యాస సమ్మితం || 24 ||

తద్భర్తుః - ఆ యజమాని
దక్షిణకర మధ్యమా మధ్యపర్వణః - కుడిచేతి మధ్యవేలు మధ్యగణుపు
దైర్ఘ్యం - పొడవు
మాత్రాంగులం - మాత్రాంగులం అవుతుంది
శ్రేష్ఠం - అది శ్రేష్ఠమైనది
తద్వ్యాసమ్మితం - ముందు చెప్పిన మధ్య గణుపు చుట్టుకొలత
నీచం - అధమమైనది

ఆ యజమాని కుడిచేతి మధ్యవేలు మధ్యగణుపు పొడవును మాత్రాంగులం అంటారు. అది శ్రేష్ఠమైనది. కానీ మధ్యవేలు మధ్య గణుపు చుట్టుకొలత అధమమైనది. దానిని కొలతగా తీసుకోకూడదు.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఇత్థం మాత్రాంగులం శిల్పశాస్త్రజ్ఞైరీరితం ద్విధా |
అంగుల త్రితయా ముష్టిర్వితస్తి ర్ద్వాదశాంగులం || 25 ||

ఇత్థం - ఇలా
శిల్పశాస్త్రజ్ఞైః - శిల్పశాస్త్రజ్ఞాన సంపన్నులచే
మాత్రాంగులం - మాత్రాంగుల ప్రమాణం
ద్విధా - రెండు రకాలుగా
ఈరితం - చెప్పబడింది
అంగులత్రితయా - మూడు అంగుళాలు
ముష్టిః - ఒక ముష్టి అని చెప్పబడింది
ద్వాదశాంగులం - పన్నెండు అంగుళాలు
వితస్తిః - వితస్తి అనబడును

ఇలా శిల్పశాస్త్రజ్ఞాన సంపన్నులచే మాత్రాంగుల ప్రమాణం రెండు రకాలుగా చెప్పబడింది. మూడు అంగుళాలను ఒక ముష్టి అంటారు. పన్నెండు అంగుళాలను వితస్తి అంటారు.

తద్వయం హస్తముద్దిష్టం తచ్చ కిష్కురితి స్మృతం |
ఏకైకాంగులవృద్ధ్యాతో భవంత్యష్టౌ కరాః స్ఫుటం || 26 ||

తద్వయం - ఆ రెండు వితస్తులు (24 అంగులగళు)
హస్తం- ఒక హస్తం అని
ఉద్దిష్టం - చెప్పబడింది
తచ్చ - అదే
కిష్కు ఇతి - కిష్కు అని
స్మృతం - చెప్పబడింది
ఏకైకాంగులవృద్ధ్యాతు - ఒక్కో అంగుళం పెంచుతూ వెళితే
స్ఫుటం - స్పష్టంగా
అష్టేకరాః - ఎనిమిది రకాలైన హస్తములుగా
భవంతి - అవుతాయి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆ రెండు వితస్తులు (24 అంగులగళు) ఒక హస్తం అని చెప్పబడింది. అదేకిష్కు అని చెప్పబడింది. అదే హస్తం ఒక్కో అంగుళం పెంచుతూ వెళితే స్పష్టంగా ఎనిమిది రకాలైన హస్తములుగా అవుతాయి.

ప్రాజాపత్యం ధనుర్ముష్టిశ్చాపగ్రహమతః పరం |
ప్రాచ్యాం వైదేహకం నామ్నా వైపుల్యం చ ప్రకీర్తితం || 27 ||

ప్రాజాపత్యం - 24 అంగుళాలు
ధనుః - 25 అంగుళాలు
ముష్టిః - 26 అంగుళాలు
చాపః - 27 అంగుళాలు
గ్రహః - 28 అంగుళాలు
ప్రాచ్యకః - 29 అంగుళాలు
వైదేహకం - 30 అంగుళాలు
వైపుల్యం - 31 అంగుళాలు
ప్రకీర్తితం - చెప్పబడినవి

24 అంగుళాలకు ప్రాజాపత్యహస్తమనీ, 25 అంగుళాలకు ధనుర్హస్తమనీ, 26 అంగుళాలకు ముష్టిహస్తమనీ, 27 అంగుళాలకు చాపహస్తమని, 28 అంగుళాలకు గ్రహహస్తమని, 29 అంగుళాలకు ప్రాచ్యకహస్తమని, 30 అంగుళాలకు వైదేహక హస్తమని, 31 అంగుళాలకు వైపుల్య హస్తమని పేర్లు.

ఇత్థమేకోత్తరత్రింశదంగులాంతాః కరాః స్మృతాః |
ఏవం త్వశీతిసంయుక్త ద్విశతం కరభేదకం || 28 ||

ఇత్థం - ఇలా
ఏకోత్తరత్రింశదంగులాంతాః - ముప్పైఒక్క అంగులముల వరకూ ఉన్న
కరాః - హస్తమానములు
స్మృతాః - చెప్పబడినవి
ఏవం - ఇదే విధంగా అంగుల భేదంతో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

CENTRE FOR SHAIVA STUDIES Pudicherry

కరభేదకం - హస్తభేదములు

అశీతిసంయుక్త ద్విశతం - రెండువందల ఎనభై వరకు ఉన్నాయి.

ఇలా ముప్పైఒక్క అంగులముల వరకూ హస్తమానములు (ముందు చెప్పిన 8 రకములు) చెప్పబడినవి. ఇదే విధంగా అంగులభేదంతో రెండువందల ఎనభై వరకు హస్తభేదములు ఉన్నాయి.

హస్తైశ్చతుర్భిర్భవతీహ దండో నిచోత్తమః పంచభిరేవ హస్తైః |
సార్ధాబ్ధిహస్తైరథ మధ్యమోఽయం క్రోశః సహస్ర ద్వితయేన తేషాం ||
స్యాద్ యోజనం క్రోశ చతుష్టయేన తథా కరాణాం దశకేన వంశః |
నివర్తనం వింశతిసంఖ్యవంశైస్తయైవ రజ్జు ర్గజదండదీర్ఘః || 29-30 ||

ఇహ - ఇక్కడ

చతుర్భిః హస్తైః - నాలుగు హస్తమానములకు

దండః - దండమని పేరు

పంచభిః హస్తైః - ఐదు హస్తముల ప్రమాణానికి

నిచోత్తమః - నీచోత్తమమనీ

అథ - అనంతరం

సార్ధాబ్ధిహస్తైః - నాలుగున్నరహస్తమానములతో

మధ్యమః - మధ్యమమనీ

తేషాం - ఆ హస్తముల

సహస్రద్వితయేన - రెండువేల చేత

అయం క్రోశః - ప్రసిద్ధమైన క్రోశం

భవతి - అవుతుంది

క్రోశచతుష్టయేన - నాలుగు క్రోశములచే

యోజనం స్యాత్ - యోజనం ఏర్పడుతుంది

తథా - అలాగే

కరాణాం దశకేన - పది హస్తమానములచే

వంశః - వంశమనే పేరు గల కొలత

వింశతిసంఖ్యవంశైః - ఇరవై వంశమానములచే

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నివర్తనం - నివర్తనమనే కొలత

తథైవ - అదే విధంగా

గజ దండదీర్ఘః - ఎనిమిది దండముల ప్రమాణంతో

రజ్జుః - రజ్జువనే కొలత

భవతి - ఏర్పడుతుంది

నాలుగు హస్తమానములకు దండం అని పేరు. ఐదు హస్తముల ప్రమాణానికి నీచోత్తమమనీ, నాలుగున్నర హస్తమానములకు మధ్యమమని పేరు. ఆ రెండువేల హస్తముల చేత క్రోశం ఏర్పడుతుంది. నాలుగు క్రోశములతో ఒక యోజనం, అలాగే పది హస్తమానములచే వంశమనే కొలత, ఇరవై వంశాలతో నివర్తనమనే కొలత, అదేవిధంగా ఎనిమిది దండముల ప్రమాణాలతో రజ్జువనే కొలత ఏర్పడుతుంది.

ఆసంధేర్బద్ధ ముష్టిస్తు కరో రత్ని రుదాహృతః |
స ఏవారత్ని రుద్దిష్టా సంధిశ్చేదాకనిష్ఠికా || 31 ||

ఆసంధేః - మోచేతి నుండి చేతివ్రేళ్ళ వరకున్న భాగం

బద్ధముష్టిః - పిడికిలి పట్టిన

కరః - చేయి

రత్నిః - రత్ని అని

ఉదాహృతః - చెప్పబడింది

ఆసంధిః - మోచేతి నుండి

ఆ కనిష్ఠికా - చిటికెన వ్రేలు వరకు ఉండే కొలత

స ఏవ అరత్నిః - అదే అరత్ని అని

ఉద్దిష్టా - చెప్పబడింది

మోచేతి నుండి చేతివ్రేళ్ళ వరకున్న పిడికిలి పట్టిన చేతిని రత్ని అంటారు. మోచేతి నుండి చిటికెనవ్రేలు వరకు ఉన్న కొలతను అరత్ని అని చెప్పారు.

ప్రాదేశతాలగోకర్ణవితస్త్యః స్యుర్యథాక్రమం |
తర్జన్యాదికనిష్ఠాంతమంగుష్ఠాగ్రాత్ ప్రసారితః || 32 ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అంగుష్ఠాగ్రాత్ - బొటనవేలి కొనభాగం నుండి

తర్జిన్యాది కనిష్ఠాంతం - తర్జనీ(చూపుడువేలు), మధ్యవేలు, ఉంగరపువేలు, చిటికెన వేలు కొనవరకు

ప్రసారితః - చాచిపెడితే

యథాక్రమం - క్రమంగా

ప్రాదేశ, తాల, గోకర్ణ, వితస్త్యః - ప్రాదేశ, తాల, గోకర్ణ, వితస్తి అనే పేరు గల కొలతలు వస్తాయి.

బొటనవేలి కొననుండి చూపుడువేలు కొనవరకు చాచిపెట్టిన వాటి రెంటి నడుమ ఉన్న దూరాన్ని ప్రాదేశం అంటారు. బొటనవేలి కొననుండి నడిమివేలు కొనవరకు చాచిపెట్టిన వాటి రెంటి నడుమ ఉన్న దూరాన్ని తాలం అనీ, బొటనవేలి కొననుండి ఉంగరపువేలు కొనవరకు చాచిపెట్టిన వాటి రెంటి నడుమ ఉన్న దూరాన్ని గోకర్ణం అనీ, బొటనవేలి కొననుండి చిటికెనవేలు కొనవరకు చాచిపెట్టిన వాటి రెంటి నడుమ ఉన్న దూరాన్ని వితస్తి అని పేర్లు.

మానాంగులైః కేవలమేవ కుర్యాద్దేవాలయాదీని గృహాణి వా నృణాం |
కుండాదికానామథ మండలానాం సర్వత్ర మాత్రాంగులమిష్యతే బుధైః || 33 ||

దేవాలయాదీని - దేవాలయం మొదలైనవాటిని

వా - లేక

నృణాం - మానవుల

గృహాణి - ఇండ్లను

కేవలం మానాంగులైరేవ - ముందు చెప్పిన వ్రీహ్యాదిమానములతో తెలిసిన మానాంగుళం కొలతతోనే

కురాత్ - నిర్మించవలెను

అథ - అనంతరం

కుండాదికానాం - యజ్ఞకుండం మొదలైన

మండలానాం - దేవతాపీఠం, మండలం మొదలైనవాటి రచన విషయంలో

సర్వత్ర - అన్నిచోట్లా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మాత్రాంగులం - యజమాని హస్తాదులచే తెలియు మాత్రాంగులములు
బుధైః-విద్వాంసులచే
ఇష్యతే - నిర్ణయించబడింది.

దేవాలయం మొదలైనవాటికి లేక మానవులఇండ్లను ముందు చెప్పిన వ్రీహ్యాదిమానములతో తెలిసిన మానాంగుళం కొలతతోనే నిర్మించవలెను. యజ్ఞకుండం మొదలైన దేవతాపీఠం, మండలం మొదలైనవాటి రచన విషయంలో అన్నిచోట్లా యజమాని హస్తాదులచే తెలియు మాత్రాంగులములు విద్వాంసులచే నిర్ణయించబడింది.

యానే చ శయనే కిష్కుః ప్రాజాపత్యం విమానకే |
ఆరామోద్యానకాదౌ తు ప్రాజాపత్యకరం స్మృతం|| 34 ||
వాస్తూనాం చ ధనుర్ముష్టిర్గ్రామాదీనామియం తు వా |
వాపీకూపాదిమార్గాదౌ గ్రామాదీనాం ధనుర్గ్రహం || 35 ||

యానే - ప్రయాణ సాధన వస్తువుల విషయంలో
శయనే - నిద్రించు మంచం మొదలైనవాటిలో
విమానకే - విమాన నిర్మాణ విషయంలోనూ
ప్రాజాపత్యం - ప్రాజాపత్యనామక
కిష్కుః - 24 అంగుళాల కిష్కు
ఆరామోద్యానకాదౌ -తోట, వనం మొదలైనవాటికి
ప్రాజాపత్యకరం - ప్రాజాపత్య హస్తమానమును
వాస్తూనాం - గృహకార్యంలో
ధనుః - 25 అంగుళాల ధనుర్హస్తము
గ్రామాదీనాం - గ్రామాదుల రచనలో
ఇయంముష్టిః - 26 అంగుళాల హస్తమానము
వా - లేక
వాపీకూపాదిమార్గాదౌ - నడబావి, బావి, దారి మొదలైనవాటి రచనలో
గ్రామాదీనాం - గ్రామాదుల నిర్మాణంలో
ధనుర్గ్రహం - ధనుస్సు లేక గ్రహనామకమైన హస్తమానములు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విహితః - చెప్పబడినవి

ముందు చెప్పిన ఎనిమిది రకాలైన కరమానములలో ప్రయాణసాధనాల విషయంలో, నిద్రించు మంచం మొదలైనవి, విమాననిర్మాణ విషయంలో, తోట, వనం మొదలైనవాటికి కూడా 24 అంగుళాల ప్రాజాపత్యనామక కిష్కు కొలతను ఉపయోగించాలి. గృహకార్యంలో 25 అంగుళాల ధనుర్హస్తమును, గ్రామాల రచనలో 26 అంగుళాల ముష్టి హస్తమానం, నడబావి, బావి, రహదారి, గ్రామాదుల విషయమై 28 అంగుళాల గ్రహనామక హస్తమానం చెప్పబడింది.

విప్రాదీనాం కరౌ ద్వౌ ద్వౌ ప్రకీర్ణకధనుర్గ్రహౌ |
వైపుల్యచాపముష్ట్యాఖ్యౌ స్యాతాం భవనమాపనే || 36 ||

భవనమాపనే - ఇంటి కొలతలలో

విప్రాదీనాం - బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే నాలుగు వర్ణములవారికీ

ద్వౌ ద్వౌ కరౌ - రెండు రెండు రకాలైన హస్తమానములు

ఉక్తౌ - చెప్పబడినవి

ప్రకీర్ణక ధనుర్గ్రహౌ - బ్రాహ్మణులకు ధనుస్సు,గ్రహాలనే హస్తమానములు (క్షత్రియ వర్గక్కె)

వైపుల్య చాపముష్టాఖ్యౌ - క్షత్రియులకు వైపుల్యం, చాపం, ముష్టి హస్తమానములు

స్యాతాం - చెల్లుతాయి

ఇంటి కొలతల విషయంలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులనే నాలుగు వర్ణములవారికీ రెండు రెండు రకాలైన హస్తమానములు చెప్పబడ్డాయి. బ్రాహ్మణులకు ధనుస్సు, గ్రహాలనే హస్తమానములు, క్షత్రియులకు వైపుల్యం, చాపం, ముష్టి హస్తమానములు సరిపోతాయి.

ప్రాజాపత్యాఖ్య వైదేహౌ కిష్కు ప్రాచ్యౌ చ తత్క్రమాత్ |
సర్వేషాం సర్వవస్తూనాం కిష్కురేవాథవా మతః || 37 ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తత్క్రమాత్ - ఆ క్రమాన్ననుసరించి

ప్రాజాపత్యాఖ్య వైదేహౌ- ప్రాజాపత్య, వైదేహనామక హస్తములు (వైశ్యులకు)

కిష్కు ప్రాచ్యౌ - కిష్కు – ప్రాచ్యనామకాలైన హస్తమానములు (శూద్రులకూ)

విహితౌ - న్యాయమైనవి

అథవా - ఒకవేళ

సర్వేషాం - జనులందరికీ

సర్వవస్తూనాం - అన్ని వస్తువుల నిర్మాణ విషయంలో

కిష్కురేవ - వితస్తిమానమే

మతః - అంగీకరించబడింది

ఆ క్రమాన్ననుసరించి ప్రాజాపత్య, వైదేహనామక హస్తములు వైశ్యులకు, ప్రాచ్యనామకాలైన హస్తమానములు శూద్రులకూ న్యాయమైనవి. ఒకవేళ జనులందరికీ అన్ని వస్తువుల నిర్మాణ విషయంలో వితస్తిమానమే అంగీకరించబడింది

ధనుర్గ్రహ ప్రకీర్ణాద్యా ద్విజానాం గృహమాపనే |
వైపుల్యం చ ధనుర్ముష్టిః క్షత్రియాణాం విశేషతః || 38 ||

ద్విజానాం - బ్రాహ్మణుల

గృహమాపనే - ఇంటి కొలతలో

ధనుర్గ్రహ ప్రకీర్ణాద్యాః - ధనుస్సు, గ్రహము లేక ఈ రెండింటి సమ్మేళనం

క్షత్రియాణాం - క్షత్రియుల గృహమాన విషయంలో

విశేషతః - విశేషించి

వైపుల్యం ధనుర్ముష్టిః - వైపుల్యం, ధనుస్సు, ముష్టి మొదలైన హస్తమానములు

బ్రాహ్మణుల ఇంటి కొలతలో ధనుస్సు, గ్రహము లేక ఈ రెండింటి సమ్మేళనం, క్షత్రియుల గృహమాన విషయంలో విశేషించి వైపుల్యం, ధనుస్సు, ముష్టి మొదలైన హస్తమానములు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ప్రాజాపత్యం చ వైదేహం వైశ్య జాత్యార్హకం స్మృతం |
కిష్కు ప్రాచ్యకకంచైవ శూద్రాణామితి కేచన || 39 ||

ప్రాజాపత్యం - ప్రాజాపత్యం
వైదేహం చ - వైదేహమనే పేరుగల హస్తమానము కూడా
వైశ్య జాత్యార్హకం - వైశ్యజాతికి యోగ్యమైనవని
స్మృతం - చెప్పబడింది
కిష్కు ప్రాచ్యకకంచైవ - కిష్కు ప్రాచ్యకములనే రెండు పేర్ల హస్తమానములు
శూద్రాణాం - శూద్రుల గృహాదులకు
ఇతి - ఇలా అని
కేచన - కొందరు
విదంతి - తెలిపారు

ప్రాజాపత్యం, వైదేహమనే పేరుగల హస్తమానములు కూడా వైశ్యజాతికి యోగ్యమైనవని చెప్పబడింది. కిష్కు ప్రాచ్యకములనే రెండు పేర్ల హస్తమానములు శూద్రుల గృహాదులకు అని కొందరు తెలిపారు.

దండేన తద్గ్రామనివేశనాద్యం పురాణి ఖేటం నిగమం చ కుర్యాత్ |
హస్తేన వేద్యాదిషు మానముక్తం స్వల్పేషు చేదంగులకైర్వా || 40 ||

తద్గ్రామనివేశనాద్యం - ఊరు, ఊరి మైదానం మొదలైనవి
పురాణి - పట్టణాలను
ఖేటం - చిన్న పల్లెలను
నిగమంచ - దారిని కూడా
దండేన - ముందు చెప్పిన దండమానంతోనూ
వేద్యాదిషు - అరుగు మొదలైనవాటికి
హస్తేన - హస్తమానంతోనూ
కుర్యాత్ - చేయవలెను
స్వల్పేషుచేత్ - చిన్నదైతే
అంగులకైః - అంగులమానంతోనో
వా - లేక

In Public domain. Digitization Muthulakshmi Research Academy

యవైః - యవ ధాన్యమానంతోనో

కర్తవ్యం - జరపాలి

ఊరు, ఊరి మైదానం మొదలైనవి, పట్టణాలు, చిన్న పల్లెలను, రహదారిని కూడా ముందు చెప్పిన దండమానంతోనో అరుగు మొదలైనవాటికి హస్తమానంతోనూ చేయవలెను. చిన్నదైతే అంగులమానంతోనో లేక యవ ధాన్యమానంతోనో

జరపాలి

ముష్టిః స్యాద్యజ్ఞపాత్రాదౌ వితస్తిర్వస్త్రకాదిషు |
తాలం బింబాదికే మానే భవేత్తద్వర్మణే విధౌ || 41 ||

యజ్ఞపాత్రాదౌ - యజ్ఞానికి సంబంధించిన స్రుక్ స్రువాదుల నిర్మాణంలో

ముష్టిః - ముష్టిమానమును

వస్త్రకాదిషు - వస్త్రాలు మొదలైనవాటికి

వితస్తి - వితస్తిమానము

బింబాదికే మానే - దేవతా బింబాది నిర్మాణాలలో

తద్వర్మ విధౌ - వాటి కవచం మొదలైన ఆభరణ వస్తువుల నిర్మాణంలో

తాలం - తాలమానము

భవేత్ - అవుతుంది

యజ్ఞానికి సంబంధించిన స్రుక్ స్రువాదుల నిర్మాణంలో ముష్టిమానమును, వస్త్రాలు మొదలైనవాటికి వితస్తిమానము, దేవతా బింబాది నిర్మాణాలలో, వాటి కవచం మొదలైన ఆభరణ వస్తువుల నిర్మాణంలో తాలమానము సరిపోతుంది.

|| భూమిలక్షణం ||

గోమర్త్యైః ఫలపుష్పదుగ్ధతరుభిశ్చాఢ్యా సమా ప్రాక్ప్లవా |
స్నిగ్ధా ధీరరవా ప్రదక్షిణజలోపేతాశుబీజోద్గమా ||
సా ప్రోక్తా బహుపాంసురక్షయజలా తుల్యా చ శీతోష్ణయోః |
శ్రేష్ఠా భూరధమా సముక్త విపరీతా మిశ్రితా మధ్యమా || 42 ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గోమర్త్యైః - ఆవులు, మానవులచే (సంచరించబడు)
ఫలపుష్ప దుగ్ధ తరుభీ – పండ్లు, పూలనిచ్చే చెట్లతో
ఆఢ్యా - కూడినదై
సమా - గోతులు లేని
ప్రాక్ప్లవా - తూర్పుకు తగ్గి ఉన్న
స్నిగ్ధా - మృదువైన
ధీరరవా - గంభీరమైన ధ్వని చేయు
ప్రదక్షిణజలోపేతా - ఒకచోట పడ్డ నీరు ప్రదక్షిణాకారంగా వస్తే
ఆశుబీజోద్గమా - నాటిన విత్తనం త్వరగా మొలకెత్తు బహుపాంసుః – హెచ్చు ధూళితో నిండి
అక్షయజలా - ఇంకిపోని నీరున్నదై
శీతోష్ణయో - శీతాకాలం, ఎండాకాలం రెంటిలోనూ
తుల్యా - వికారం పొందని
సా - ఆ భూమి
శ్రేష్ఠా భూ - ఉత్తమస్థళమని
ప్రోక్తా - చెప్పబడింది
సముక్త విపరీతా - ఇంతవరకూ చెప్పినదానికి వ్యతిరేకంగా ఉన్న
భూ - భూమి
అధమా - నీచస్థళమని
మిశ్రితా - కొన్ని మంచి గుణాలున్న భూమి
మధ్యమా - మధ్యమరకమని
ప్రోక్తా - చెప్పబడింది

ఆవులు, మానవులు సంచరించేది, పండ్లు, పూలనిచ్చే చెట్లతో కూడినదై, గోతులు లేని, తూర్పుకు తగ్గి ఉన్నది, మృదువైనది, గంభీరమైన ధ్వని చేయునది, ఒకచోట పడ్డ నీరు ప్రదక్షిణాకారంగా వచ్చేది. నాటిన విత్తనం త్వరగా మొలకెత్తు ఎక్కువ మట్టిరేణువులతో నిండింది, ఇంకిపోని నీరున్నది, శీతాకాలం, ఎండాకాలం రెంటిలోనూ వికారం పొందనిది ఈ లక్షణాలున్న భూమి ఉత్తమస్థళమని చెప్పబడింది. ఇంతవరకూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చెప్పినదానికి వ్యతిరేకంగా ఉన్న భూమి నీచస్థళమని, కొన్ని మంచి గుణాలున్న భూమి మధ్యమరకమని చెప్పబడింది.

వృత్తార్ధేందునిభా త్రి పంచరసకోణా శూలశూర్పాకృతి |
ర్మత్స్యానేకపకూర్మపృష్ఠ కపిలావక్త్రోపమా మేదినీ ||
భస్మాంగారతుషాస్థి కేశచితివల్మీకాదిభిః సంయుతా |
వర్జ్యా మధ్యనతా సగర్భ కుహరా విస్రావిదిక్ స్థాపి చ || 43 ||

వృత్తార్ధేందు నిభా - గుండ్రని, అర్ధచంద్రాకారపు, **త్రిపంచరసకోణా** - మూడు, ఐదు, ఆరు మూలలున్నది శూలశూర్పాకృతిః – త్రిశూలం , చాట ఆకారంలో ఉన్న మత్స్యానేకపకూర్మపృష్ఠకపిలా – చేప, ఏనుగు, తాబేలు వీటి మూపురం రంగులా నల్లని,
వక్త్రోపమా - నోరు తెరిచినట్లున్న
భస్మాంగారతుషాస్థికేశ చితి వల్మీకాదిభిః సంయుతా - బూడిద, బొగ్గు, ఊక, ఎముకలు, వెంట్రుకలు, స్మశానాగ్ని చితి, పుట్ట మొదలైనవాటితో కూడి ఉన్న
మధ్యనతా - మధ్యభాగంలో గుంత ఉన్న
సగర్భకుహరా - మధ్యలో మూసి ఉన్న గోతితో
విస్రా - చతురస్రం కాని
విదిక్ స్థా - ఆగ్నేయాది విదిక్కులకు అభిముఖంగా ఉన్న మేదినీ – భూమి
వర్జ్యా - విడిచిపెట్టతగినది

గుండ్రంగా, అర్ధచంద్రాకారంగా,ముక్కోణం, ఐదు కోణాలు, ఆరు కోణాలు, త్రిశూలం , చాట ఆకారంలో ఉన్నది, చేప, ఏనుగు, తాబేలు వీటి మూపురం రంగులా నల్లని, నోరు తెరిచినట్లున్న బూడిద, బొగ్గు, ఊక, ఎముకలు, వెంట్రుకలు, స్మశానాగ్ని చితి, పుట్ట మొదలైనవాటితో కూడి ఉన్నది, మధ్యభాగంలో గుంత ఉన్నది, మధ్యలో మూసి ఉన్న గోతితో ఉన్నది, చతురస్రం కానిది, ఆగ్నేయాది విదిక్కులకు అభిముఖంగా ఉన్న భూమి విడిచిపెట్టతగినది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

విప్రాదిక్రమతః కుశేషువనదూర్వాకాశయుక్తా భువ |
స్తుల్యాతానవితానసింధురరసాబ్ధ్యంశాదిదీర్ఘా అపి ||
శ్వేతా పాటలపీతమేచకరుచశ్చాజ్యాసృగన్నాసవా |
మోదాః స్వాదుకషాయ తిక్త కటుకాస్వాదాన్వితాశ్చ స్మృతాః || 44 ||

విప్రాదిక్రమతః - బ్రాహ్మణాది నాల్గువర్ణములవారికి, క్రమంగా
కుశేషువనదూర్వాకాశయుక్తా - దర్భ, శర (రెల్లు గడ్డి), అడవి గరిక, కాశ (జమ్ము గడ్డి) వీటితో కూడిన తుల్యాతానవితానసింధురరసా – సమభూమి, ఉన్నతభూమి, ఎత్తుపైనున్న చదరపు భూమి, కొంచెం లోతుగా ఉన్న భూమి అబ్ధ్యంశాదిదీర్ఘాః అపి – నాలుగు,ఐదు, ఆరు, ఏడు అంశాలతో కొంచెం పొడవుగా ఉన్న భూమి
శ్వేతా పాటల పీత మేచకరుచి - తెలుపు, తెలుపు ఎరుపు కలిసినరంగు, పసుపురంగు, నలుపురంగులో ఉన్న భూమి
ఆజ్యాసృగన్నాసవా మోదాః - నెయ్యి, రక్తం, అన్నం, మద్యం వాసనలున్నది
స్వాదు కషాయ తిక్తకటుకా స్వాదాన్వితాః - తీపి, వగరు, పులుపు, చేదు రుచులున్న
భువః - భూములు శ్రేష్ఠమైనవని చాతుర్వర్ణాలవారికీ
క్రమంగా స్మృతాః - చెప్పబడ్డాయి

బ్రాహ్మణాది నాల్గువర్ణములవారికి, క్రమంగా వారికి యోగ్యమైన భూముల వివరం ఇలా ఉంది.

బ్రాహ్మణులకు దర్భలు మొలిచే, సమమైన, నాలుగు అంశాలు ఎత్తున్న, తెలుపురంగు మట్టి గల, నేయి వాసన గల, తీపి రుచి ఉన్న భూమి శ్రేష్ఠమైనది.

క్షత్రియులకు రెల్లుగడ్డి మొలిచే, ఉన్నతమైన, ఐదు అంశాలు ఎత్తైన, తెలుపు ఎరుపు కలిసిన రంగున్న రక్తపు వాసనగల, వగరు రుచితో ఉన్న భూమి యోగ్యమైనది.

వైశ్యులకు అడవి గరిక మొలిచే, ఎత్తున ఉన్న, ఆరంశాలు హెచ్చుగా గల, పసుపురంగు మట్టి కలది, అన్నపువాసన వచ్చేది, పులుపు రుచిగల భూమి సరైనది.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శూద్రులకు జమ్ముగడ్డి మొలిచే, కొంచెం మధ్యలో పల్లంగా ఉన్న, ఏడు అంశాలు ఎక్కువ పొడవు, నలుపుమట్టి, మద్యపువాసన, చేదు రుచిగల భూమి మంచిది.

వాస్తు శోధనం

ఆదౌ భూమిపరీక్షణం శుభదినే పశ్చాచ్చ వాస్త్వర్చనం |
భూమేః శోధనకం తతోఽపి విధివత్పాషాణతోయాదికం ||
పశ్చాద్వేశ్మసురాలయాదిరచనార్థం పాదస్యసంస్థాపనం |
కార్యం లగ్న శశాంకశాకునబలైః శ్రేష్ఠే దినే ధీమతా || 45 ||

ఆదౌ - మొదటగా
భూమిపరీక్షణం - ముందు చెప్పిన విధంగా భూపరీక్ష
పశ్చాత్ - అనంతరం
శుభదినే - దోషములు లేనినాడు
వాస్త్వర్చనం - వాస్తుదేవతా పూజను
తతః - తర్వాత
భూమేః - భూమిని
పాషాణతోయాదికం - గట్టిరాయి నీరు కనిపించేవరకూ శోధనకం – శోధించి
తతః అపి - ఆ తర్వాత
విధివత్ - విధిని అనుసరించి
లగ్న శశాంకశాకునబలైః - లగ్నబలం, చంద్రబలం, శకునబలములతో
శ్రేష్ఠ - శుభమని తలచిన
దినే - రోజున
ధీమతా - గృహరచన,నిర్మాణంలో నిపుణుడైన శిల్పిచే
వేశ్మ సురాలయాది రచనార్థం - ఇల్లు, దేవాలయం మొదలైన కట్టడాల నిర్మాణం కోసం
పాదసంస్థాపనం - శంకుస్థాపన
కార్యం - కార్యక్రమాన్ని జరుపవలెను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

CENTRE FOR SHAIVA STUDIES Puducherry

మొదటగా భూపరీక్ష జరిపి ఆ తర్వాత దోషములు లేనినాడు వాస్తుదేవతాపూజను, తర్వాత భూమిని గట్టిరాయి నీరు కనిపించేవరకూ శోధించి ఆ తర్వాత విధియుతంగా లగ్నబలం, చంద్రబలం, శకునబలములతో శుభమని తలచినరోజున గృహరచన, నిర్మాణంలో నిపుణుడైన శిల్పిచే ఇల్లు, దేవాలయం మొదలైన కట్టడాల నిర్మాణం కోసం శంకుస్థాపనకార్యక్రమాన్ని జరుపవలెను.

ద్విజకులపరిపూర్ణం వాస్తు యన్మంగలాఖ్యం |
నృపవణిగభియుక్తం వాస్తు యత్తత్పురం స్యాత్ ||
తదితరజనవాసం గ్రామమిత్యుచ్యతేఽస్మిన్ |
మఠమితి పఠితం యత్తాపసానాం నివాసం|| 46 ||

ద్విజ కులపరిపూర్ణం - బ్రాహ్మణ కుటుంబాలచే నిండిన
యత్ వాస్తు - గృహాలు
మంగలాఖ్యం - మంగళం అనే పేరు కలిగి ఉంటాయి నృపవణిగభియుక్తం – క్షత్రియులు – వైశ్యులతో కూడిన
యత్ వాస్తు - గృహాలు
తత్ - వాటిని
పురం స్యాత్ - పురం అనే పేరుతో ఉంటాయి తదితరజనవాసం – ఇక మిగిలిన జనులు నివసించు స్థానం గ్రామం ఇతి – గ్రామం అని
ఉచ్యతే - చెప్పబడుతోంది
అస్మిన్ - ఇందులో
యత్ - ఏ చోటు
తాపసానాం నివాసం - ఋషులు, మునుల నివాసస్థానమో (అది)
మఠమితి - మఠమని
పఠితం - చెప్పబడింది

బ్రాహ్మణ కుటుంబాలచే నిండిన గృహసముదాయాన్ని మంగళం అంటారు. క్షత్రియులు, వైశ్యులు నివసించు స్థానం పురం, ఇక మిగిలిన ప్రజలు నివసించు చోటును గ్రామం అంటారు. ఋషులు నివసించు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

చోటును మతం అని చెప్పారు.

సూత్రాష్టక సంజ్ఞా

సూత్రాష్టకం దృష్టినృహస్తమౌంజం |
కార్పాసకం స్యాదవలంబసంజ్ఞం ||
కాష్ఠం చ సృష్టాఖ్య మతో విలేఖ్య |
మిత్యష్ట సూత్రాణి వదంతి తజ్ఞాః || 47 ||

సూత్రాష్టకం - ఎనిమిది రకాలైన సూత్రములు
దృష్టి - కంటిచూపు
నృహస్త - మనిషి చేయు,
మౌంజ - దర్భత్రాడు
కార్పాసక - త్రాడు
అవలంబ - వడంబం
కాష్ఠ - కొలబద్ద
సృష్టి - మూలమట్టం
విలేఖ్య - విభాగిని
వీటిని
అష్టసూత్రాణి - ఎనిమిది సూత్రములని
తజ్ఞాః - వాస్తుశిల్పులు
వదంతి - చెప్పారు

కొలతల విషయంలో ఉపయోగించు పరికరాలు ఎనిమిది రకాలుగా ఉంటాయి. అవి 1. చూపు, 2. చేయి, 3. దర్భత్రాడు, 4. దారం, 5. వడంబం, 6. కొలబద్ద,7. మూలమట్టం, 8. విభాగములని వాస్తుశాస్త్రజ్ఞులు చెప్పారు.

గ్రామాదిభేదాః

గ్రామశ్చ ఖేటకశ్చైవ ఖర్వటం దుర్గమేవ చ |
నగరం రాజధానీ చ పత్తనం ద్రోణికాముఖం ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిబిరం స్కంధవారశ్చ స్థానీయం చ విడంబకం |
నిగమశ్చాథ నిర్దిష్టః స్యాచ్ఛాఖానగరం తతః ||
ఏషాం చతుర్దశానాం చ లక్షణం చోచ్యతే క్రమాత్ || 48 ||

గ్రామం - అరక్రోసు విశాలమైనది పల్లె
ఖేటకం - ఇరవైవీధుల గ్రామం
ఖర్వటం - చుట్టూ పర్వతం ఉన్న ఊరు
దుర్గం - చుట్టూ అగడ్త గల కోట
నగరం - రాష్ట్రం మధ్యలో నదీతీరంలో ఉన్న పట్టణం
రాజధానీ - రాజ్యానికి ముఖ్యపట్టణం
పత్తనం - సముద్రతీరంలో వ్యాపారానుకులమైనది పట్టణం
ద్రోణికాముఖం - నది, సముద్రతీరాన ఉండు వ్యాపారస్థలం
శిబిరం - యుద్ధం కోసం ఏర్పరచే తాత్కాలిక వసతి
స్కంధవారం - సైన్యం ఉండుచోటు
స్థానీయం - రక్షకభటులుండు చోటు
విడంబకం - అనేక గ్రామాలకూడిక
నిగమం - కళాకారులుండుచోటు
శాఖానగరం - ఉపనగరం
తతః - అనంతరం
ఏషాం చతుర్దశానాం - ఈ పద్నాలుగు రకాల గ్రామాల
లక్షణం - లక్షణం
క్రమాత్-క్రమంగా
ఉచ్యతే - చెప్పబడును

అరక్రోసు విశాలమైన పల్లెను గ్రామం అని, ఇరవైవీధులున్ని గ్రామాన్ని ఖేటకం అని, చుట్టూ పర్వతం ఉన్న ఊరును ఖర్వటం అని, చుట్టూ అగడ్త గల కోటను దుర్గం, రాష్ట్రం మధ్యలో నదీతీరంలో ఉన్న పట్టణాన్ని నగరం, రాజ్యానికి ముఖ్యపట్టణం రాజధానీ, సముద్రతీరంలో వ్యాపారానుకులమైన పట్టణాన్ని పత్తనం, నది, సముద్రతీరాన ఉండు వ్యాపారస్థలం ద్రోణికాముఖం, యుద్ధం కోసం ఏర్పరచే తాత్కాలిక వసతిని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిబిరం, సైన్యం ఉండుచోటును స్కంధవారం, రక్షకభటులుండు చోటును స్థానీయం, అనేక గ్రామాలకూడికను విడంబకం, కళాకారులుండుచోటును నిగమం , ఉపనగరాన్ని శాఖానగరం అంటారు. ఈ పద్నాలుగు రకాల గ్రామాల లక్షణాలను క్రమంగా చెప్పబడుతుంది.

|| ఆయస్థానం ||

గృహాణాం భిత్తి మధ్యే తు శాలానాం తు తథా భవేత్ |
ప్రాసాదానాం తు బాహ్యే తు మధ్యే వా శయనాసనే ||
పాదబాహ్యే పాదమధ్యే సభామండపయోర్మితిః |
అంతర్మధ్యే చ సాలానాం బాహ్యే వా మానసూత్రకం || 49 ||

గృహాణాం - ఇండ్లకు
తథా - అలాగే
శాలానాం - శాలలకు పాఠశాల మొదలైనవి (మానం) .
భిత్తిమధ్యేతు - గోడ మధ్యభాగం నుండి
ప్రాసాదానాం - దేవాలయం లేక రాజభవనం వీటికి
బాహ్యేతు - గోడ బయటభాగం నుండి
శయనాసనే - మంచములు, పీఠముల విషయంలో
మధ్యేవా - మధ్యభాగం నుండి
సభామండపయోః - సభాగృహం & మండపాలకు
పాదబాహ్యే - స్తంభానికి బయటభాగం నుండి
పాదమధ్యేవా - స్తంభానికి మధ్యభాగం నుండిగానీ
సాలానాం - అగ్రహారాదులకు
అంతః మధ్యే బాహ్యేవా - తళభాగం లోపలి, మధ్యభాగం లేదా బయటిభాగం నుంచైనా
మానసూత్రకం - మానసూత్రానికి
మితిః - కొలత చెప్పబడింది.

ఇండ్లకు,అలాగే పాఠశాల మొదలైన శాలలకు మానం గోడ మధ్యభాగం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

నుండి, దేవాలయం లేక రాజభవనం వీటికి గోడ బయటభాగం నుండి, మంచములు, పీఠముల విషయంలో
మధ్యభాగం నుండి, సభాగృహం & మండపాలకు స్తంభానికి బయటభాగం నుండి,స్తంభానికి మధ్యభాగం నుండిగానీ, అగ్రహారాదులకు/ గోడలకు తళభాగం లోపలి, మధ్యభాగం లేదా బయటిభాగం నుంచైనా మానసూత్రానికి కొలత చెప్పబడింది.

భిత్తి మధ్యం ద్విజాతీనాం నరేంద్రాణాం తథైవ చ |
విశామపి చ శూద్రాణామంతర్భాగమితి స్మృతం ||
బహిర్భాగం తు దేవానాం మానసూత్రం బుధైరిదం |
అవసానాభిదం సూత్రమేవం సూత్రత్రయం స్మృతం || 50 ||

ద్విజాతీనాం - బ్రాహ్మణులకు
తథైవ - అలాగే
నరేంద్రాణాం - క్షత్రియులకు
భిత్తి మధ్యం - గోడ మధ్యభాగం నుండి మానం (కొలత)
విశాం శూద్రాణాం అపి - వైశ్యులకు & శూద్రులకు
అంతర్భాగం - గోడ లోపలిభాగం కొలత
ఇతి - ఇలా అని
స్మృతం - చెప్పబడింది
దేవానాం - దేవాలయాలు మొదలైనవాటికి
బహిర్భాగం - గోడ బయటి కొలత ఇలా
సూత్రం - కొలుచు సూత్రం
అవసానాభిధం - అవసాన సూత్రమని (చెప్పబడింది) మొత్తానికి
మానసూత్రం - కొలతసూత్రం
సూత్రత్రయం - అంతఃసూత్రం, బహిస్సూత్రం, అవసానసూత్రములనే పేరుతో
స్మృతం - చెప్పబడింది

బ్రాహ్మణులకు, క్షత్రియులకు గోడ మధ్యభాగం నుండి మానం (కొలత)

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వైశ్యులకు & శూద్రులకు గోడ లోపలిభాగం కొలతలని చెప్పబడింది. దేవాలయాలు మొదలైనవాటికి గోడ బయటి కొలత ఇలా కొలుచు సూత్రం అవసాన సూత్రమని చెప్పబడింది. మొత్తానికి మానసూత్రం అంతఃసూత్రం, బహిస్సూత్రం, అవసానసూత్రములనే పేరుతో మూడు రకాలుగా చెప్పబడింది.

|| నవవర్గగణితం ||

ఇష్టే తానవితానమాననిచయే త్రిఘ్నేష్టభిర్భాజితే |
శేషో యోనిరిహవ్యయో మునియుజాథాయోష్టనిఘ్నేరుణైః |
ఋక్షైర్ఋక్షమవాప్తిరత్ర తు వయో జ్ఞేయం తిథిస్త్రింశతా |
వారో భూమిధరైర్గుణప్రగుణితే ధర్మాహృతే నా వ్యయః || 51 ||

ఇష్టే తానవితానమాననిచయే - నిర్దిష్టమైన భూమి పొడవు & వెడల్పుల కొలతను
త్రిఘ్నే - మూడుచే గుణించి
అష్టభిః - ఎనిమిదితో
భాజితే - భాగిస్తే
శేషః - శేషం
యోనిః - ధ్వజ మొదలైన ఎనిమిది యోనులౌతాయి. మునియుజా – పద్నాలుగుతో భాగిస్తే
వ్యయః - వ్యయం వస్తుంది
అష్టనిఘ్నే - ఎనిమిదితో గుణించి
అరుణైః - పన్నెండుతో భాగిస్తే
ఆయః - ఆదాయం లభిస్తుంది
ఋక్షైః - ఇరవైఏడుతో (ఎనిమిదితో గుణించినదాన్ని) భాగిస్తే ఋక్షం – నక్షత్రము
అత్ర - ఈ నక్షత్రానయనంలో
అవాప్తిః - భాగలబ్ధం
వయః - వయస్సనీ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

జ్ఞేయం - తెలుసుకోవాలి (అలాగే)
త్రింశతా - ముప్పైతో భాగిస్తే
తిథిః - ప్రతిపదాది తిథులు
భూమిధరైః - ఏడుతో భాగిస్తే
వారః - ఆదివారం మొదలైన వారాలు
గుణప్రగుణితే - మూడుతో గుణించి
ధర్మాహృతే - పద్నాలుగుతో భాగిస్తే
వ్యయః - వ్యయం వస్తుంది

నిర్దిష్టమైన భూమి పొడవు & వెడల్పుల కొలతను మూడుచే గుణించి ఎనిమిదితో భాగిస్తే శేషం ధ్వజం మొదలైన ఎనిమిది యోనులౌతాయి. పద్నాలుగుతో భాగిస్తే వ్యయం వస్తుంది. ఎనిమిదితో గుణించి పన్నెండుతో భాగిస్తే ఆదాయం లభిస్తుంది. ఎనిమిదితో గుణించినదాన్ని ఇరవైఏడుతో భాగిస్తే నక్షత్రము,
ఈ నక్షత్రానయనంలో భాగలబ్ధం వయస్సని తెలుసుకోవాలి. అలాగే ముప్పైతో భాగిస్తే ప్రతిపదాది తిథులు, ఏడుతో భాగిస్తే ఆదివారం మొదలైన వారాలు, మూడుతో గుణించి పద్నాలుగుతో భాగిస్తే వ్యయం వస్తుంది

శుభాశుభార్థం గేహానాం ప్రసాదానాం విశేషతః |
ఆయర్క్షంచ వ్యయంతారా అంసకాది విలోకయేత్ ||
ధామ్నశ్చ దీర్ఘతో వ్యాసం గుణయేచ్ఛాష్టభాజితే |
ఏకాదిశేషే జానియాదాయాశ్చైవ ధ్వజాదయః|| 52 ||

గేహానాం - గృహముల
విశేషతః - విశేషించి
ప్రాసాదానాం - దేవాలయం, రాజభవనముల
శుభాశుభార్థం - శుభాశుభములను విచారించుటకు
ఆయర్క్షం - ఆయం మరియు రాశిని
వ్యయం - వ్యయం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తారాంశకాది - నక్షత్ర వారాదులను

విలోకయేత్ - చూడవలెను

ధామ్నః - ఇంటి

దీర్ఘతః వ్యాసం - పొడవు వెడల్పుల లబ్ధాన్ని

గుణయేత్ - మూడుతో గుణించాలి

అష్టభాజితే - ఎనిమిదితో భాగిస్తే

ఏకాదిశేషే - ఒకటి మొదలు ఎనిమిది వరకు

ధ్వజాదయః ఆయాః - ధ్వజాది ఆయములని

జానీయాత్ - తెలుసుకోవాలి

గృహములకు విశేషించి దేవాలయం, రాజభవనముల నిర్మాణంలో శుభాశుభములను విచారించుటకు ఆయం మరియు రాశిని వ్యయం నక్షత్ర వారాదులను చూడవలెను.
ఇంటి పొడవు వెడల్పుల లబ్ధాన్ని మూడుతో గుణించాలి. దాన్ని ఎనిమిదితో భాగిస్తే ఒకటి మొదలు ఎనిమిది వరకు ధ్వజాది ఆయములని తెలుసుకోవాలి.

ధ్వజో ధూమస్తథా సింహః శ్వానో వృషఖరో గజః |
ధ్వాంక్షాష్టాయాః సముద్దిష్టాః ప్రాచ్యాదిషు ప్రదక్షిణాః ||
బ్రాహ్మణానాం ధ్వజః శ్రేష్ఠః క్షత్రియాణాం హరిస్తథా |
వైశ్యానాం వృషభశ్చైవ శూద్రాణాం కామదో గజః || 53 ||

ధ్వజః - ధ్వజాయం

ధూమః - ధూమ్రాయం

సింహః - సింహాయం

శ్వానః - శ్వానాయం

వృషః - వృషభాయం

ఖరః - ఖరాయం

గజః - గజాయం

ధ్వాంక్షః - ధ్వాంక్షాయం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

అష్టాయాః - ఎనిమిది రకాలైన ఆయములు
ప్రాచ్యాదిష్టు - తూర్పు మొదలుకొని ఎనిమిది దిక్కులకు
ప్రదక్షిణాః - ప్రదక్షిణ క్రమంగా
సముద్దిష్టాః - చెప్పబడ్డాయి
బ్రాహ్మణానాం - బ్రాహ్మణులకు
ధ్వజః - ధ్వజాయం
శ్రేష్టః - శ్రేష్ఠమైనది
తథా - అలాగే
క్షత్రియాణాం - క్షత్రియులకు
హరిః - సింహాయం
వైశ్యానాం - వైశ్యులకు
వృషభః - వృషభాయం
శూద్రాణాం - శూద్రులకు
గజః - గజాయం
కామదః - ఇష్టార్థప్రదమైనది

ధ్వజాయం,ధూమ్రాయం, సింహాయం, వృషభాయం, ఖరాయం, గజాయం, ధ్వాంక్షాయం ఈ పేరుగల ఎనిమిది రకాలైన ఆయములు తూర్పు మొదలుకొని ఎనిమిది దిక్కులకు ప్రదక్షిణ క్రమంగా చెప్పబడ్డాయి. బ్రాహ్మణులకు ధ్వజాయం శ్రేష్ఠమైనది.
అలాగే క్షత్రియులకు సింహాయం, వైశ్యులకు వృషభాయం, శూద్రులకు గజాయంలో నిర్మించిన ఇండ్లు కోరినదిచ్చే కల్పవృక్షం వంటివి.

ధ్వజేర్థలాభః కలహశ్చ ధూమే సింహే జయః శ్వాన అనంతరోగాః |
వృషే తు లాభః ఖరేచాంతదుఃఖం గజే సుఖం వాయసమేవ నిష్ఫలం ||54||

ధ్వజే - ధ్వజాయంలో
అర్థ లాభః - ధనలాభం
ధూమే - ధూమాయంలో
కలహ - జగడం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సింహే - సింహాయంలో
జయః - జయం
శ్వానే అనంతరోగాః - శ్వానాయంలో అనేక రకాల వ్యాధులు వృషేతు –
వృషాయంలో
లాభః - లాభం
ఖరే అంతదుఃఖం - ఖరాయంలో దుఃఖం
గజే - గజాయంలో
సుఖః - సౌఖ్యం
వాయసం - కాకాయంలో
నిష్ఫలం - ఫలితం ఉండదు

ధ్వజాయంలో ధనలాభం, ధూమాయంలో జగడం, సింహాయంలో జయం,
శ్వానాయంలో అనేక రకాల వ్యాధులు,
వృషాయంలో లాభం, ఖరాయంలో దుఃఖం, గజాయంలో సౌఖ్యం,
కాకాయంలో ఫలితం లేకుండుట మొదలైనవి ఆయములిచ్చే ఫలితాలు.

ప్రాసాదే ప్రతిమాలింగే జగతీపీఠమండపే |
వేద్యాం కుండే క్రతౌ చైవ పతాకాఛత్ర చామరే ||
వాపీకూపతటాకానాం పుష్కరాదిజలాశయే |
శుభస్థానేషు సర్వేషు ధ్వజం తత్ర ప్రదాపయేత్ || 55-56 ||

ప్రాసాదే - రాజభవనం, దేవాలయం వీటికీ
ప్రతిమాలింగే - ప్రతిమలు, శివలింగం
జగతీపీఠమండపే - సింహాసనాలుండు మండపాదులలో వేద్యాం – ఎత్తైన
వేదికల నిర్మాణంలో
కుండే - యజ్ఞ కుండములకు
క్రతౌ - యాగమంటపములకు
పతాకాఛత్రచామరే - పతాకములు , ఛత్ర, చామరముల నిర్మాణంలో
వాపీకూపతటాకానాం - బావి, పుష్కరిణి, చెరువు, వీటి నిర్మాణంలో
పుష్కరాదిజలాశయే - పెద్ద పెద్ద జలాశయాలు , ఆనకట్టల నిర్మాణంలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సర్వేషు శుభస్థానేషు - ఇంకా అనేక శుభస్థాననిర్మాణంలో
తత్ర - అక్కడ
ధ్వజం - ధ్వజాయాన్ని
ప్రదాపయేత్ - ఉంచవలెను

రాజభవనం, దేవాలయం వీటికీ ప్రతిమలు, శివలింగం సింహాసనాలుండు మండపాదులలో ఎత్తైన వేదికల నిర్మాణంలో
యజ్ఞ కుండములకు, యాగమంటపములకు, పతాకములు , ఛత్ర, చామరముల నిర్మాణంలో, బావి, పుష్కరిణి, చెరువు, వీటి నిర్మాణంలో , పెద్ద పెద్ద జలాశయాలు , ఆనకట్టల నిర్మాణంలో ఇంకా అనేక శుభస్థాననిర్మాణంలో అక్కడ ధ్వజాయాన్ని ఉంచవలెను.

ఆసనే దేవపీఠేషు వస్త్రాలంకారభూషణే |
కేయూరమకుటాదౌ చ ధ్వజం తత్ర నివేశయేత్ ||
అగ్ని కార్యేషు సర్వేషు పాకశాలా తథైవ చ |
ధూమోగ్ని కుండసంస్థానే హోమకర్మగృహేపి వా || 57-58 ||

ఆసనే - కూర్చొను ఆసనాలు , మంచెలు
దేవపీఠేషు - దేవతల పీఠాది రచనలలో
వస్త్రాలంకారభూషణే - వస్త్ర, ఆలంకార, ఆభరణాలకు కేయూరమకుటాదౌ
చ - హారకిరీటాదులకు
ధ్వజం - ధ్వజాయమును
తత్ర - ఆ విషయంలో
నివేశయేత్ - ఉంచవలెను
సర్వేషు అగ్నికార్యేషు - అన్ని అగ్నిప్రధానమైన కార్యములలో అలాగే
పాకశాలా - వంటగది
అగ్నికుండసంస్థానే - కుండ నిర్మాణంలో
హోమకర్మగృహేపి వా - యాగశాలలో
ధూమ్రః - ధూమ్రాయం ఉంచవలెను

కూర్చొను ఆసనాలు, మంచెలు, దేవతల పీఠాది రచనలలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వస్త్ర, ఆలంకార, ఆభరణాలకు, హారకిరీటాదులకు ధ్వజాయమును వాటి నిర్మాణ విషయంలో ఉంచవలెను. అన్ని అగ్నిప్రధానమైన కార్యములలో అలాగే వంటగది, హోమకుండ నిర్మాణంలో, యాగశాలలో ధూమ్రాయం ఉపయోగించవలెను.

ఆయుధేషు సమస్తేషు శస్త్రాణాం భవనేషు చ |
సింహాసనే నృపస్థానే సింహం తత్ర నివేశయేత్ || 59 ||

సమస్తేషు - అన్నిరకాల
ఆయుధేషు - ఆయుధాల నిర్మాణంలో
శస్త్రాణాం భవనేషు - ఆయుధశాల నిర్మాణంలో
సింహాసనే - సింహాసన నిర్మాణంలో
నృపస్థానే - రాజాస్థాన నిర్మాణంలో
తత్ర - ఆ విషయమై
సింహం - సింహాయాన్ని
నివేశయేత్ - ఉంచవలెను.

అన్నిరకాల ఆయుధాల నిర్మాణంలో , ఆయుధశాల నిర్మాణంలో సింహాసన నిర్మాణంలో , రాజాస్థాన నిర్మాణాల విషయమై సింహాయాన్ని ఉంచవలెను.

శ్వానం మ్లేంఛాలయే ప్రోక్తో వేశ్యాగారే నటస్య చ |
నృత్య కార్యాదిశాలాసు శ్వానం తత్ర వినిర్దిశేత్ || 60 ||

మ్లేంఛాలయే -మేచ్ఛజాతివారి గృహనిర్మాణంలో
శ్వానం - శ్వానాయం
ప్రోక్తః - చెప్పబడింది
వేశ్యాగారే - నెలతల
నటస్య - నటుల ఇండ్లకు
చ - మరియు
నృత్య కార్యాదిశాలాసు - నాట్యశాల మొదలైన క్రీడాగృహ రచనలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శ్వానం - శ్వానాయమును
తత్ర - ఆ సందర్భంలో
వినిర్దిశేత్ - కల్పించవలెను

మేచ్ఛజాతివారి గృహనిర్మాణంలో శ్వానాయం చెప్పబడింది. వేశ్యల, నటుల ఇండ్లకు మరియు నాట్యశాల మొదలైన క్రీడాగృహరచనలో శ్వానాయమును ఆ సందర్భంలో కల్పించవలెను.

వణిక్కార్యేషు గేహేషు భోజనే పంక్తి మంటపే |
వృషస్తురగశాలాయాం గోశాలా గోకులేషు చ ||
వాదిత్రగానశాలాయాం వృషభాయేన కల్పయేత్ || 61 ||

వణిక్కార్యేషు - వ్యాపారం చేయు దుకాణాలు
గేహేషు - వైశ్యుల గృహరచనలో
భోజనే - భోజనశాలకు
పంక్తి మంటపే - వరుసమంటపాల నిర్మాణంలో తురగశాలాయాం – అశ్వశాల
గోశాలా గోకులేషు చ - గోవుల కొష్టం, గోశాల వీటికి
వాదిత్రగానశాలాయాం - వాద్య ప్రధానమైన సంగీతశాల నిర్మాణంలో
వృషభాయేన - వృషాయంతో
కల్పయేత్ - జరుపవలెను

వ్యాపారం చేయు దుకాణాలు, వైశ్యుల గృహరచనలో, భోజనశాలకు, వరుసమంటపాల నిర్మాణంలో, అశ్వశాల, గోవుల కొష్టం, గోశాల వీటికి, వాద్య ప్రధానమైన సంగీతశాల నిర్మాణంలో వృషాయంతో జరుపవలెను.

కులాల రజకాదీనాం ఖరో గర్దభజీవినాం || 62 ||

కులాలరజకాదీనాం - కుమ్మరి, చాకలి మొదలైన
గర్దభజీవినాం - గాడిదతో జీవించువారి గృహకార్యాదులలో ఖరః – ఖరాయాన్ని కల్పించవలెను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కుమ్మరి, చాకలి మొదలైన గాడిదతో జీవించువారి గృహకార్యాదులలో ఖరాయాన్ని కల్పించవలెను.

గజస్తు గజశాలాయాం సింహమాయం వివర్జయేత్ |
సింహాసనే గజం చైవ పానస్వాపగృహేషు చ ||
యానాదిరథ సంస్థానే కామగారే తథా గజం || 63 ||

గజశాలాయాం - ఏనుగులు ఉండు గజశాలకు
గజః - గజాయాన్నే ఉంచాలి
సింహం ఆయం - సింహాయాన్ని
వివర్జయేత్ - విడిచిపెట్టాలి
సింహాసనే - సింహాసన రచనలో
గజం - గజాయం (విడువాలి).
పానస్వాపగృహేషు చ - మద్యశాలలు మొదలైన ఊరు చివర వచ్చే ఇండ్ల నిర్మాణంలో
యానాదిః అథసంస్థానే - ప్రయాణం చేయు రథాలు మొదలైన యానములను రచించునపుడు
కామగారే - శృంగారరస ప్రధానమైన గృహముల విషయంలో గజం – గజాయమును
తథా - అలాగే
వివర్జయేత్ - విడిచిపెట్టాలి

ఏనుగులు ఉండు గజశాలకు గజాయాన్నే ఉంచాలి. సింహాయాన్ని విడిచిపెట్టాలి. అలాగే సింహాసన రచనలో గజాయం విడిచిపెట్టాలి. మద్యశాలలు మొదలైన ఊరు చివర వచ్చే ఇండ్ల నిర్మాణంలో, ప్రయాణం చేయు రథాలు మొదలైన యానములను రచించునపుడు, శృంగారరస ప్రధానమైన గృహముల విషయంలో గజాయమును అలాగే విడిచిపెట్టాలి.

మఠేషు చైత్యశాలాయాం జైనశాలాదిషు క్రమాత్ |
ధ్వాంక్షశ్చైవ ప్రదాతవ్యః శిల్పకర్మోపజీవినాం ||
స్వేషు స్వకేషు స్థానేషు సర్వే కల్యాణకారకాః || 64 ||

In Public domain. Digitization Muthulakshmi Research Academy

మఠేషు - సంన్యాసుల నివాసస్థలంలో
చైత్యశాలాయాం - జైనుల బసది నిర్మాణంలో
జైనశాలాదిషు - జైనుల గృహరచనలో
ధ్వాంక్షశ్చైవ - ధ్వాంక్షాయాన్నే
ప్రదాతవ్యః - ఉంచాలి
శిల్పకర్మోపజీవినాం - శిల్పకర్మతో జీవించు శిల్పులకు
స్వేషు - తమది
స్వకేషు - తమవారికి సంబంధించిన
స్థానేషు - స్థానములలో
సర్వే - అన్ని ఆయములూ
కల్యాణకారకాః - మంగళప్రదమైనవే అగును

సంన్యాసుల నివాసస్థలంలో , జైనుల బసది నిర్మాణంలో జైనుల గృహరచనలో ధ్వాంక్షాయాన్నే ఉంచాలి. శిల్పకర్మతో జీవించు శిల్పులకు తమది, తమవారికి సంబంధించిన స్థానములలో అన్ని ఆయములూ మంగళప్రదమైనవే అగును.

|| రాజధాన్యాది శాలా స్థానదిగ్భేదాః ||

రాజధాన్యాం నృపావాసః పాకశాలాగ్ని రక్షకే |
అధీశయోర్వా పర్జన్య శయ్యాసద్మ స్వదక్షిణే ||
అస్త్రశాలా చ నైఋత్యే వారుణే భోజనాలయం |
విహారశాలా వాయౌ స్యాత్ కౌబేరే కోశసంచయం ||
గోష్ఠా గారం తథా సౌమ్య వ్యాయామోఽప్యర్గలే స్మృతః || 65-66 ||

రాజధాన్యాం - రాజధాని మధ్యభాగంలో
నృపావాసః - రాజనివాసం
అగ్నిరక్షకే - ఆగ్నేయంలో
పాకశాలా - వంటశాల
అధీశయోః - మంత్రి సేనాధిపతుల గృహం
పర్జన్యే - పశ్చిమదిక్కున

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శయ్యాసద్మ - శయనాలయం
స్వదక్షిణే - దక్షిణ దిక్కున
అస్త్రశాలా - ఆయుధశాల
నైఋత్యే - నైఋతి మూలలో
భోజనాలయం - భోజనశాల
వారుణే - పశ్చిమాన
విహారశాలా - క్రీడాగృహం
వాయౌ - వాయవ్యమూలలో
కోశసంచయం - ధనాగారం
కౌబేరే - ఉత్తర దిక్కున
తథా - అలాగే
సౌమ్యే - ఉత్తర దిక్కుననే
గోష్ఠాగారం - పశువుల కొష్ఠం
అర్గలే - ఈశాన్య భాగంలో
వ్యాయామః - వ్యాయామశాల
స్మృతః - శ్రేష్ఠమని చెప్పబడింది

రాజధాని మధ్యభాగంలో రాజనివాసం శ్రేష్ఠమైనది. ఆగ్నేయంలో వంటశాల, పశ్చిమదిక్కున మంత్రి సేనాధిపతుల గృహం , దక్షిణ దిక్కున శయనాలయం, నైఋతిమూలలో ఆయుధశాల ,పశ్చిమాన భోజనశాల, వాయవ్యమూలలో క్రీడాగృహం , ఉత్తర దిక్కున ధనాగారం, అలాగే ఉత్తర దిక్కుననే పశువుల కొష్ఠం, ఈశాన్య భాగంలో వ్యాయామశాల శ్రేష్ఠమని చెప్పబడింది.

పర్జన్యే స్నానభవనమైశాన్యాం దేవతాగృహం |
నృత్యశాలాం తు గాంధర్వే పూష్ణి వా గజమందిరం ||
దైత్యాదిత్యే తురంగాణాం స్త్రీణాం సౌమ్యే చ పశ్చిమే |
మధ్యే ప్రపామండపం స్యాద్వాయౌ ధాన్యం చ కారయేత్ || 67-68 ||

పర్జన్యే - పశ్చిమదిక్కున

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్నానభవనం - స్నానపుశాల
ఐశాన్యాం - ఈశాన్య భాగంలో
దేవతాగృహం - దేవుడిగది
గాంధర్వ - ఉత్తరదిక్కున
నృత్యశాలాం - నాట్యగృహాన్ని
పూష్ణి - తూర్పు దిక్కున
గజమందిరం - గజశాలను
దైత్యా దిత్యే - ఉత్తర దక్షిణ దిక్కులలో
తురంగాణాం - గుఱ్రపుశాలను
సౌమ్యే పశ్చిమే చ - ఉత్తర & పశ్చిమదిక్కులలో
స్త్రీణాం - స్త్రీల అంతఃపురాన్ని
మధ్యే - మధ్యభాగంలో
ప్రపామండపం - పానీయశాల
వాయౌ -వాయవ్యదిక్కు
ధాన్యం చ - ఉగ్రాణము కూడ (వాయవ్యాం ధ్యానమందిరం అనేది కూడా ఓ క్రమం)
కారయేత్ - చేయవలెను

పశ్చిమదిక్కున స్నానపుశాల, ఈశాన్య భాగంలో దేవుడిగది, ఉత్తరదిక్కున నాట్యగృహాన్ని, తూర్పు దిక్కున గజశాలను, ఉత్తర దక్షిణ దిక్కులలో గుఱ్రపుశాలను , ఉత్తర & పశ్చిమ దిక్కులలో స్త్రీల అంతఃపురాన్ని మధ్యభాగంలో పానీయశాల, వాయవ్యంలో ఉగ్రాణము కూడ (ధ్యానమందిరం కూడా ఉండొచ్చుని ఓ క్రమం) చేయవలెను.

|| దేవాలయస్థాననియమాః ||

తీర్థాంతే తటినీతటే జలనిధేస్తీరే సరిత్సంగమే |
శైలాగ్రే ద్రితటే వనోపవనయోరుద్యానదేశే తథా ||
సిద్ధాద్యాయతనేషు వా వరగురోగ్రామే పురే పత్తనే |

In Public domain. Digitization Muthulakshmi Research Academy

వాన్యత్రాపి మనోరమే సురసమిజ్ఞ్యాయై క్షితిం కల్పయేత్ ||69-70||

తీర్థాంతే - పుణ్యతీర్థప్రాంతంలో
తటినీతనే - నదీతీరంలో
జలనిధేస్తీరే - సముద్రతీరంలో
సరిత్సంగమే - రెండునదుల సంగమస్థలంలో
శైలాగ్రే - కొండ పైభాగంలో
అద్రితటే - కొండచరియల్లో
వనోపవనయోః - అడవులు, చిన్నతోటలు వీటిలో
తథా - అలాగే
ఉద్యానదేశే - తోటలలో
సిద్ధాద్యాయతనేషు - సిద్ధపురుషుల నివాసస్తైథలంలో
వరగురోః - శ్రేష్ఠమైన గురువున్న
గ్రామే - ఊరులో
పురే - పురములలో
పత్తనే - పెద్ద పెద్ద నగరాలలో
వా - లేక
అన్యత్ర మనోరమేపి – మరో మనోహరమైన స్థలంలో
సురసమిజ్ఞ్యాయై - దేవతావృక్షములు నెలకొన్న చోట
క్షితిం - భూమిని (దేవాలయానికి)
కల్పయేత్ - కల్పించవలెను

పుణ్యతీర్థప్రాంతంలో, నదీతీరంలో, సముద్రతీరంలో, రెండునదుల సంగమస్థలంలో, కొండ పైభాగంలో, కొండచరియల్లో, అడవులు, చిట్టడవి , వీటిలో అలాగే తోటలలో, సిద్ధపురుషుల నివాసస్థలంలో, శ్రేష్ఠమైన గురువున్న
గ్రామంలో, పురములలో ,పెద్ద పెద్ద నగరాలలో లేక
మరో మనోహరమైన స్థలంలో, దేవతావృక్షములు నెలకొన్న చోట
దేవాలయానికి భూమిని కల్పించవలెను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

CENTRE FOR SHAIVA STUDIES Puducherry

|| దిక్పరిచ్ఛేదజ్ఞానం ||

అబ్ధారాదిసమీకృతే క్షితితలే సంస్థాప్య శంకుం సమం |
తన్మూలాహితసూత్ర సంభ్రమణతః సంలిఖ్య వృత్తం భువి ||
ప్రత్యగ్ ప్రాగపి వృత్తవర్తిని తతశ్ఛాయాగ్రకే ప్రాంగ్ముఖం |
సూత్రం న్యస్య సుసాధయేద్ధరిజలేశాశే తతశ్చేతరే || 71-72 ||

అబ్ధారాదిసమీకృతే - నీరు, శిల కనిపించే వరకు శోధించిన
సమం క్షితితలే - ఎత్తుపల్లాలు లేక సమతలంగా ఉన్న భూమిపై
శంకుం - శంకువును
సంస్థాప్య - స్థాపించి
తన్మూలాహితసూత్ర సంభ్రమణతః - దాని మూలంలో కట్టిన దారాన్ని గుండ్రంగా తిప్పినందువలన
భువి - భూమిపై
వృత్తం - గుండ్రని ప్రదేశం
సంలిఖ్య - గీయబడి
ప్రత్యక్ - పశ్చిమభాగాన్ని
ప్రాగపి - తూర్పు దిక్కునూ
వృత్తవర్తిని - మండలరేఖపై
తతః - ఆ శంకువు నుండి
ఛాయాగ్రకే -:సూర్యుని నీడ అంచును
ప్రాంగ్ముఖం సూత్రం న్యస్య - పూర్వాభిముఖమైన దారాన్ని పట్టి
హరిజలేశాశే - తూర్పు పశ్చిమ దిక్కులను
సుసాధయేత్ - సాధించవచ్చు
తతః - ఆ దిక్సాధనతో
ఇతరే - ఉత్తర దక్షిణ దిక్కులు రెండింటినీ
సాధయేత్ - సిద్ధించుకోవచ్చు

నీరు, శిల కనిపించే వరకు శోధించిన, ఎత్తుపల్లాలు లేక సమతలంగా ఉన్న భూమిపై శంకువును స్థాపించి,దాని మూలంలో కట్టిన దారాన్ని గుండ్రంగా

In Public domain. Digitization Muthulakshmi Research Academy

తిప్పినందువలన
భూమిపై గుండ్రని గీత పడి పశ్చిమభాగాన్ని, తూర్పు దిక్కునూ మండలరేఖపై ఆ శంకువు నుండి సూర్యుని నీడ అంచును పూర్వాభిముఖమైన దారాన్ని పట్టి తూర్పు పశ్చిమ దిక్కులను సాధించవచ్చు. ఆ దిక్సాధనతో ఉత్తర దక్షిణ దిక్కులు రెండింటిని కూడా కనిపెట్టవచ్చు.

కృత్వా భూమితలే సమే కరమితవ్యాసార్ధవృత్తం చ త |
న్మధ్యేర్కాంగులశంకుమత్ర పరిధిచ్ఛాయాగ్రయోగేంకయేత్ ||
పశ్చాద్బిందుమనంతరేఽపి దివసే కృత్వా తయోస్తత్కర |
త్ర్యంశే ప్రాగ్దినజం ప్రణీయ దిశమింద్రాబ్దీశయోః సాధయేత్ ||73-74 ||

సమే భూమితలే - హెచ్చుతగ్గులు లేని సమతలమైన భూమిపై
కరమితవ్యాసార్ధవృత్తం - ఒక మూర చుట్టుకొలతతో
వృత్తాన్ని కృత్వా - చేసి
తన్మధ్యే - ఆ వృత్తం మధ్యలో
అర్కాంగుల శంకుం - పన్నెండంగుళాల శంకువును
సంస్థాప్య - ఉంచి
పరిధిచ్ఛాయాగ్రయోగే - ఆ గుండ్రని గీతపై సూర్యోదయంలో, పడిన నీడను
అంకయేత్ - గుర్తించాలి
అనంతరేపి దివసే -సాయంత్రం ,
పశ్చాద్బిందుం - పడమర నుండి పడే నీడను
కృత్వా - గీతపై గుర్తించి
తయోః - ఆ తూర్పు పడమరల గుర్తుల
తత్కరత్ర్యంశే - ఆ వృత్త పరిధికి మూడింట ఒక భాగంలో ప్రాగ్దినజం – క్రితం రోజు నీడ గుర్తును
ప్రణీయ - నిర్ణయించుకొని
ఇంద్రాబ్దీశయోః దిశం - ఇంద్ర – వరుణ దిక్కులను
సాధయేత్ - సాధించుకోవాలి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

హెచ్చుతగ్గులు లేని సమతలమైన భూమిపై ఒక మూర చుట్టుకొలతతో వృత్తాన్ని గీసి, ఆ వృత్తం మధ్యలో పన్నెండంగుళాల శంకువును ఉంచి, ఆ గుండ్రని గీతపై సూర్యోదయంలో పడిన నీడను గుర్తించాలి. సాయంత్రం పడమర నుండి పడే నీడను గీతపై గుర్తించి, ఆ తూర్పు పడమరల గుర్తులను మరుసటిరోజు ఆ వృత్త పరిధికి మూడింట ఒక భాగంలో క్రితం రోజు నీడ గుర్తును గుర్తించి తూర్పు పడమరలను సాధించుకోవాలి.

|| చతురశ్రీకరణం ||

ప్రాగగ్రం సూత్ర ముర్వ్యామృజుతరమభికల్ప్యాస్య మూలాగ్రగాభ్యాం |
సూత్రాభ్యాం మత్స్యయుగ్మం యమశశిహరితోః కల్పయిత్వాత్ర సూత్రం ||
కృత్వా దిక్ష్వంకయిత్వా సమమిహ నిహితైః సూత్రకైః కోణమత్స్యాన్ | కృత్వా
స్ఫాల్యేషు సూత్రం రచయతు చతురశ్రం పురః క్షేత్రక్లుప్తౌ || 75-76 ||

ప్రాగగ్రం - తూర్పు దిక్కున ఉంచిన
సూత్రం - దారాన్ని
ఉర్వ్యాం - భూమిపై
ఋజుతరం - నేరుగా
అభికల్ప్య - చేసుకుని
అస్య - ఈ దారం
మూలాగ్రగాభ్యాం - మూలాగ్రాలు కలిపి పట్టుకుని
సూత్రాభ్యాం - తూర్పు పడమరల దారములతో
మత్స్యయుగ్మం - చేపాకారంలో రెండు గుర్తులను
యమశశి హరితో - దక్షిణ ఉత్తర దిక్కులలో
కల్పయిత్వా - కల్పించి
అత్ర - అక్కడ
సూత్రం - దారాన్ని
కృత్వా - కట్టి
దిక్షు - చేపగుర్తులున్న స్థానంలో దక్షిణ ఉత్తరదిక్కులను
అంకయిత్వా - గుర్తు పెట్టుకొని

In Public domain. Digitization Muthulakshmi Research Academy

సమమిహ - సమానాకృతిలో

నిహితైః - ఉంచిన

సూత్రకైః -దారములతో

కోణమత్స్యాన్ - నాలుగుదిక్కులలో మత్స్యాకృతి చిహ్నలను కృత్వా – చేసి

స్ఫాల్యేషు - చతురశ్రాకారంగా

సూత్రం - దారాన్ని

రచయతు - రచించాలి.

పురః - ముందు

క్షేత్రక్లప్తౌ - క్షేత్రం మధ్యలో

చతురస్ర - చదరాన్ని

రచయేత్ - రచించాలి

తూర్పు దిక్కున ఉంచిన దారాన్ని భూమిపై నేరుగా చేసుకుని ఈ దారం మూలాగ్రాలు కలిపి పట్టుకుని తూర్పు పడమరల దారములతో చేపాకారంలో రెండు గుర్తులను దక్షిణ ఉత్తర దిక్కులలో కల్పించి, అక్కడ దారాన్ని కట్టి చేపగుర్తులున్న స్థానంలో దక్షిణ ఉత్తరదిక్కులను గుర్తు పెట్టుకొని, సమానాకృతిలో ఉంచిన దారములతో నాలుగుదిక్కులలో మత్స్యాకృతి చిహ్నలను చేసి, చతురశ్రాకారంగా దారాన్ని రచించాలి. ముందు క్షేత్రం మధ్యలో చదరాన్ని రచించాలి.

|| గృహారంభ మాసఫలాని ||

గృహసంస్థాపనం చైత్రే ధనహానిర్మహాభయం |
వైశాఖే శుభదం విద్యాత్ జ్యేష్ఠేతు మరణం ధ్రువం ||
ఆషాఢే గోకులం హంతి శ్రావణే భృత్యవర్ధనం |
ప్రజాపీడా భాద్రపదే ఆశ్వీజే కలహం తథా ||
కార్తికే ధనలాభః స్యాన్మార్గశీర్షే మహద్భయం |
పుష్యే చాగ్ని భయం విద్యాన్మాఘే చ బహుపుత్ర తా ||
ఫాల్గుణే రత్నలాభః స్యాన్మాసానాం చ శుభాశుభం || 77-80 ||

చైత్రే - చైత్రమాసంలో

In Public domain. Digitization Muthulakshmi Research Academy

గృహసంస్థాపనం - గృహనిర్మాణం
ధనహాని - ధననష్టం
మహాభయం - అతి భయాన్ని కలిగిస్తుంది
వైశాఖే - వైశాఖమాసంలో
శుభదం - శుభప్రదమని
విద్యాత్ - తెలుసుకోవాలి
జ్యేష్ఠేతు - జ్యేష్ఠమాసంలో
మరణం - అపమృత్యువు
ధ్రువం - నిశ్చయం
ఆషాఢే - ఆషాఢమాసంలో
గోకులం - గోవుల సమూహాన్ని
హంతి - నాశనం చేస్తుంది
శ్రావణే - శ్రావణమాసంలో
భృత్యవర్ధనం - సేవకుల అభివృద్ధి
భాద్రపదే - భాద్రపదమాసంలో
ప్రజాపీడా - ప్రజాపీడ
ఆశ్వేజే - ఆశ్వయుజమాసంలో
కలహం - జగడమూ
తథా - అలాగే
కార్తికే - కార్తికమాసంలో
ధనలాభః - ధనలాభమూ
మార్గశీర్ష - మార్గశిరమాసంలో
మహద్భయం - ఎక్కువ భయము
పుష్యే - పుష్యమాసంలో
అగ్నిభయం - అగ్నితో భయం
మాఘే - మాఘమాసంలో
బహుపుత్రతా - అధిక పుత్రప్రాప్తి
ఫాల్గునే - ఫాల్గుణమాసంలో
రత్నలాభం - రత్న ప్రాప్తి

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాత్ - కలుగుతుంది
మాసానాం - ఇలా పన్నెండు నెలల
శుభాశుభం - మంచి చెడు ఫలితాలను
విద్యాత్ - తెలియవలెను

చైత్రమాసంలో గృహనిర్మాణం ప్రారంభిస్తే ధననష్టం మరియు అతిభయాన్ని కలిగిస్తుంది. వైశాఖమాసంలో శుభప్రదమని తెలుసుకోవాలి. జ్యేష్ఠమాసంలో అపమృత్యువు నిశ్చయం.
ఆషాఢమాసంలో గోవుల సమూహాన్ని నాశనం చేస్తుంది. అంటే పాడి నాశనం. శ్రావణమాసంలో సేవకుల అభివృద్ధి, భాద్రపదమాసంలో ప్రజాపీడ, ఆశ్వయుజమాసంలో జగడమూ
అలాగే కార్తికమాసంలో ధనలాభమూ, మార్గశిరమాసంలో ఎక్కువ భయము. పుష్యమాసంలో అగ్నితో భయం, మాఘమాసంలో అధిక పుత్రప్రాప్తి, ఫాల్గుణమాసంలో రత్నప్రాప్తి,
కలుగుతుంది. ఇలా పన్నెండు నెలల మంచి చెడు ఫలితాలను విద్యాత్ – తెలుసుకోవాలి .

మాఘ వైశాఖమాసే తు కార్తికే శ్రావణే తదా |
అన్యమాసం పరిత్యజ్య చాతుర్మాసం గృహోత్తమం || 81 ||

మాఘే , వైశాఖమాసే, కార్తికే తథా శ్రావణే - మాఘ, వైశాఖ, కార్తిక, శ్రావణ ఈ నాలుగు మాసాలలో తప్ప
అన్యమాసం - మిగిలిన ఎనిమిది మాసాలనూ
పరిత్యజ్య - విడిచిపెట్టి
చాతుర్మాసం - ఆ నాలుగు మాసాలలోనే
గృహోత్తమం - గృహారంభానికి ఉత్తమమైనదని (తెలుసుకోవాలి.)
మాఘం, వైశాఖం, కార్తికం, శ్రావణం ఈ నాలుగు మాసాలలో తప్ప మిగిలిన ఎనిమిది మాసాలనూ విడిచిపెట్టి ఆ నాలుగు మాసాలలోనే గృహారంభానికి ఉత్తమమైనదని తెలుసుకోవాలి.

In Public domain. Digitization Muthulakshmi Research Academy

|| వారఫలం ||

సోమే శుక్రే సదా సౌఖ్యం బుధే జీవే చ విత్తదం |
కుజే సూర్యే సదా దుఃఖం మందే తస్కరబాధనం || 82 ||

సోమే శుక్రే - సోమ, శుక్రవారాలలో గృహారంభం
సదా సౌఖ్యం - ఎల్లప్పుడూ సుఖప్రదమైనది
బుధే జీవేచ - బుధ,గురువారాలలో
విత్తదం - ధనలాభప్రదమైనది
కుజే సూర్యే - మంగళవారం & ఆదివారాల్లో
సదా దుఃఖం - బహు దుఃఖప్రదమైనది
మందే - శనివారం నాడు
తస్కరబాధనం - దొంగలచే బాధనిస్తుంది

సోమ శుక్రవారాలలో గృహారంభం ఎల్లప్పుడూ సుఖప్రదమైనది. బుధ,గురువారాలలో ధనలాభప్రదమైనది. మంగళవారం & ఆదివారాల్లో బహు దుఃఖప్రదమైనది. శనివారం నాడు దొంగలచే బాధనిస్తుంది

|| నక్షత్రఫలం ||

మృగశిరకరపూషాపౌష్యమిత్రోత్తరాద్యా |
శ్రవణాదితిజలేశావాసవే దస్రభేషు ||
బహు సుతధన పాత్రం స్తంభసంస్థాపనం స్యా |
దితి వదతి మునీంద్రో మానవానాం గృహాణి || 83-84 ||

మృగశిర కర పూషా పౌష్య మిత్రోత్తరాద్యా - మృగశీర్ష, హస్త, రేవతి, పుష్యమి, అనూరాధా, ఉత్తర ఈ నక్షత్రములు
శ్రవణాదితిజలేశాః - శ్రవణ, పునర్వసు, శతభిష ఈ నక్షత్రములు
వాసవే - జ్యేష్ఠా నక్షత్రదంలో
దస్రభేషు - అశ్వినీ నక్షత్రంలో
స్తంభసంస్థాపనం - స్తంభప్రతిష్ఠ
బహుసుతధనపాత్రం - అధిక పుత్రులను,ధనాదులనిచ్చుది

In Public domain. Digitization Muthulakshmi Research Academy

స్యాత్ - అవుతుంది

ఇతి - ఇలా

మునీంద్ర - మహర్షి

మానవానాం గృహాణి - మనుష్యుల గృహారంభకార్యమై

వదతి - చెప్తున్నారు

మృగశిర, హస్త, రేవతి, పుష్యమి, అనూరాధా, ఉత్తర, శ్రవణం, పునర్వసు, శతభిషం ఈ నక్షత్రములలో, జ్యేష్ఠానక్షత్రదంలో అశ్వినీనక్షత్రంలో స్తంభప్రతిష్ఠ అధిక పుత్రులను, ధనాన్నిస్తుంది. ఇలా మహర్షి మనుష్యుల గృహారంభకార్యమై చెప్తున్నారు.

|| గృహారంభ విధిః ||

గృహాణాం కరణే శస్తే ముహూర్తే స్థపతిస్స్వయం |
నీత్వాథ వాససీ శ్లక్ష్ణే నవీనే పరిధాయ చ ||
ఉత్తరీయానులేపాదిభూషణైశ్చ విభూషితః |
సంపూజ్యాథ గణేశానం విప్రేభో దాపయేద్వసు ||
ముహూర్త దక్షిణాం కృత్వా వాససాచ్ఛాద్య పాదుకం |
ఆద్యంగార్థం తు తం తక్షాప్యాశీర్వాదైర్ద్విజేరితైః ||
సహః ప్రాంగ్ముఖః స్థిత్వా విన్యసేత్ తత్ర పాదుకం |
జన్మాదిస్తూపిపర్యంతం బుద్ధ్వా నిశ్చిత్య మందిరం || 85-88 ||

గృహాణాం కరణే - గృహారంభకార్యంలో

స్థపతి - గృహస్థాపకుడైన శిల్పి

శస్తే ముహూర్తే - ప్రశస్తమైన ముహూర్తంలో

కృష్ణవాససీ - జీర్ణవస్త్రములను

నీత్వా - విడిచిపెట్టి

అథ - అనంతరం

నవీనే - నూతనవస్త్రాలను

పరిధాయ - ధరించి

ఉత్తరీయానులేపాదిభూషణైశ్చ- పైవస్త్రం,సుగంధ,

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆభరణాలతో విభూషితః - అలంకరించుకొని
అథ - అనంతరం
గణేశానం - గణపతిని
సంపూజ్య - పూజించి
విప్రేభ్యః - విప్రులకు
వసు - ధనాన్ని
దాపయేత్ - ఇవ్వవలెను
ముహూర్త దక్షిణాం కృత్వా - ముహూర్తమంగళాష్టక దక్షిణనిచ్చి
వాససా - వస్త్రంతో
పాదుకం - శంకువును
ఆచ్ఛాద్య - మూసి
ఆద్యంగార్థం - ఆరంభకార్యమని
తం - దానిని
తక్ష్ణా - ఉలి చేతబట్టిన శిల్పాచార్యునిచే
ద్విజేరితైః - బ్రాహ్మణులచే చెప్పబడిన
ఆశీర్వాదైః - ఆశీర్వాదములతో
సహితః - కూడినవాడై
ప్రాంగ్ముఖః - పూర్వాభిముఖుడై
స్థిత్వా - నిలుచుని
తత్ర - అక్కడ
పాదుకం - శంకువును
విన్యసేత్ - స్థాపించవలెను
బుద్ధ్వా - బుద్ధిచే
మందిరం - ఇంటి నిర్మాణక్రమాన్ని
జన్మాదిస్తూపిపరంతం - ఆరంభం నుంచి చివరి వరకూ
నిశ్చిత్య - నిశ్చయించు (కోవలెను)

గృహారంభకార్యంలో గృహస్థాపకుడైన శిల్పాచార్యుడు ప్రశస్తమైన ముహూర్తంలో జీర్ణవస్త్రములను విడిచిపెట్టి అనంతరం నూతనవస్త్రాలను

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ధరించి పైవస్త్రం, సుగంధ, ఆభరణాలతో అలంకరించుకొని అనంతరం గణపతిని పూజించి, విప్రులకు ధనాన్ని ఇవ్వవలెను. ముహూర్త మంగళాష్టక దక్షిణనిచ్చి వస్త్రంతో శంకువును మూసి ఆరంభకార్యముగా సంకల్పించి దానిని శిల్పాచార్యునిచే బ్రాహ్మణుల ఆశీర్వాదములతో కూడినవాడై పూర్వాభిముఖుడై నిలుచుని అక్కడ శంకువును స్థాపించవలెను. బుద్ధిచే ఇంటి నిర్మాణక్రమాన్ని ఆరంభం నుంచి చివరి వరకూ నిశ్చయించుకోవలెను.

కర్మాదౌ చ సమాప్తౌ చ మధ్యే చ శుభమిచ్ఛతా |
గ్రామఖేటపురాదౌ వా కార్యం స్యాద్వాస్తుపూజనం ||
వాస్తు పూజావిహీనశ్చ సూత్రధారైర్వినా తథా |
సప్త జన్మభవేత్కుష్ఠీ స కర్తా నరకం వ్రజేత్ || 89-90 ||

శుభమిచ్ఛతా - శుభం కోరువారు
కర్మాదౌ - గృహ, ఆలయ నిర్మాణం ప్రారంభంలో
సమాప్తౌ - పూర్తి అయ్యేటప్పుడు
మధ్యే - మధ్యసమయంలో
గ్రామ ఖేటపురాదౌవా -నగరం,దుర్గం,పట్టణం వీటి నిర్మాణంలో వాస్తు
పూజనం - వాస్తుదేవతాపూజ
కార్యం - జరుపవలెను
వాస్తుపూజావిహీనశ్చ - వాస్తుదేవతాపూజ చేయకుండా **సూత్రధారైర్వినా** - శిల్పులు లేకుండా
కర్తా - గృనిర్మాణం జరిపిస్తే
సప్త జన్మ - ఏడుజన్మల వరకూ
కుష్ఠీ - కుష్ఠరోగి
భవేత్ - అవుతాడు
సః - అతడు
నరకం - నరకాన్ని
వ్రజేత్ - పొందుతాడు

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శుభం కోరువారు గృహ, ఆలయ నిర్మాణం ప్రారంభంలో, పూర్తి అయ్యేటప్పుడు , మధ్యసమయంలో గ్రామం, నగరం, పట్టణం వీటి నిర్మాణంలో వాస్తుదేవతాపూజ జరుపవలెను.

వాస్తుదేవతాపూజ చేయకుండా, శిల్పాచార్యులు లేకుండా గృహ,ఆలయనిర్మాణం జరిపిస్తే ఏడుజన్మల వరకూ కుష్ఠురోగి అవుతాడు. అతడు నరకాన్ని పొందుతాడు.

యః పూజయేద్వాస్తు మనన్య భక్త్యా |
న తస్యదుఃఖం భవతీహ కించిత్ ||
జీవత్య సౌ వర్షశతం సుఖేన |
స్వర్గే నరస్తిష్ఠతి కల్పమేకం || 91-92 ||

యః - ఎవరు
వాస్తుం - వాస్తు దేవుని
అనన్యభక్త్యా - అనన్యభక్తితో
పూజయేత్ - పూజిస్తారో
తస్య - వారికి
దుఃఖం - దుఃఖం
కించి దపి - కొంచెం కూడా
న భవతి - ఉండదు
అసౌ - ఇతడు
వర్షశతం - నూరేళ్ళు
సుఖేన - సుఖంగా
జీవతి - బదుకుతాడు
స్వర్గే - స్వర్గలోకంలో
నరః -ఆ మనిషి
ఏకకల్పం - ఒక కల్పం పాటు
తిష్ఠతి - నివసిస్తాడు

ఎవరు వాస్తుదేవుని అనన్యభక్తితో పూజిస్తారో వారికి దుఃఖం

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కొంచెం కూడా కలుగదు. అతడు నూరేళ్ళు సుఖంగా బదుకుతాడు. స్వర్గలోకంలో ఆ మనిషి ఒక కల్పం పాటు నివసిస్తాడు

శైవశిల్పవరైశ్శిల్ప విద్యార్థిపఠనాయ చ
శిల్పాదర్శసమాఖ్యాతస్సంగృహీతో యథామతి ||

శిల్ప విద్యార్థిపఠనాయ - శిల్పవిద్యను నేర్చుకొనువారికోసం
శైవశిల్పివరైః శ్రేష్ఠులైన శైవశిల్పులచే
శిల్పాదర్శసమాఖ్యాతః - శిల్పాదర్శయని ప్రసిద్ధిపొందిన ఈ గ్రంథం
యథామతి - తెలిసినంత వరకు
సంగ్రహీతః - అనేకప్రామాణిక గ్రంథాలను వెతికి సంగ్రహించబడింది

శిల్పవిద్యను నేర్చుకొనువారికోసం శ్రేష్ఠులైన శైవశిల్పులచే శిల్పాదర్శయని ప్రసిద్ధిపొందిన ఈ గ్రంథం తెలిసినంత వరకు అనేక ప్రామాణికగ్రంథాల నుండి సంగ్రహించబడింది.

మంగళం శిల్ప విద్యాయై శిల్ప విజ్ఞానశాలినే
జగద్గురు మహాచార్య నాగలింగాయ మంగళం ||
శైవశిల్పి బ్రాహ్మణేభ్యః విద్యార్థిభ్యశ్చ సర్వదా భారతీయప్రజాభ్యశ్చ
సర్వేభ్యశ్శుభమంగళం ||

శిల్పవిద్యాయై - శిల్పవిద్యాభిమాని దేవతకూ **శిల్పవిజ్ఞానశాలినే** - శిల్పశాస్త్ర పారంగతుడైన మహేశ్వరునికీ **జగద్గురుమహాచార్యనాగలింగాయ** - జగద్గురువైన
ఆచార్య నాగలింగస్వామికి
మంగళం - మంగళమగుగాక
శైవశిల్ప బ్రాహ్మణేభ్యః - శైవశిల్పులైన బ్రాహ్మణులకు
విద్యార్థిభ్యః - విద్యను నేర్చుటకు బద్ధ కంకణులైనవారికి
భారతీయప్రజాభ్యశ్చ - భరతఖండంలోని సమస్త ప్రజలకూ
సర్వేభ్యః - సమస్త లోకముల మానవులకూ
సర్వదా - ఎల్లప్పుడూ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శుభమంగళం - కల్యాణపరంపరలు లభించుగాక

శిల్పవిద్యాభిమాని దేవతకూ, శిల్పశాస్త్ర పారంగతుడైన మహేశ్వరునికీ,
జగద్గురువైన ఆచార్య నాగలింగస్వామికి మంగళమగుగాక.
భరతఖండంలోని సమస్త ప్రజలకూ
శైవశిల్పులైన బ్రాహ్మణులకు విద్యను నేర్పుటకు బద్ధ కంకణులైనవారికి,
భరతఖండంలోని సమస్త ప్రజలకూ,
సమస్త లోకములమానవులకూ ఎల్లప్పుడూ కల్యాణపరంపరలు
లభించుగాక.

సంత్వా సించామి యజుషా ప్రజామాయుర్ధనం చ

ఓం శాంతిః శాంతిః శాంతిః

In Public domain. Digitization Muthulakshmi Research Academy

ఆలయములు
ఆగమములు
పేజీలు : 240
వెల: ₹ 300/-

ఆగమసంస్మృతి
ఆగమదీపిక
పేజీలు - 112
వెల : ₹ 120/-

ఆగమధర్మాలు
పేజీలు 128
వెల ₹ 150/-



ఆగమ
ఆశీర్వచన గద్యమ్
పేజీలు -80
వెల ₹ 120

శివాలయం
పేజీలు - 112,
వెల : ₹100/-

శివాలయ ఉత్సవాలు
పేజీలు 56
వెల ₹120/-

శైవాగమ నిత్యపూజా
లక్షణ సంగ్రహం
పేజీలు : 64
వెల: ₹ 60/-

కారణాగమం
చెప్పిన నిత్యార్చన
పేజీలు - 112
వెల : ₹150/-

నమశ్శివాయ రగడ
పేజీలు 128
వెల ₹60/-

ప్రతిష్ఠ
(అష్టాదశ క్రియలు)
పేజీలు 152 వెల ₹200/-

మయమత శిల్పశాస్త్రం
ఎ4 బిగ్ సైజ్ పుస్తకం
పేజీలు: 64 వెల: ₹ 200/-

కథాశిల్పం
పేజీలు : 120
వెల: ₹ 100/-

For Copies: +91 9491411090
kvs.brahmacharya@gmail.com

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిల్పం చెప్పిన కథ

పేజీలు 56

వెల ₹120/-



వాస్తుపురుషుడు

పేజీలు : 168

వెల ₹200/-

వాస్తువిద్య - వాస్తుమండలం

పేజీలు 128

వెల ₹150/-

వాస్తుపూజ

పేజీలు 128

వెల ₹150/-

శివలీలలు

పేజీలు: 216

వెల: ₹ 200

శివానందలహరి

పేజీలు -132,

వెల : ₹116/-

శిల్పదీపిక

పేజీలు 128

వెల ₹150/-

శిల్పవిద్యా రహస్యోపనిషత్తు

పేజీలు 128

వెల ₹150/-

స్థాపకవిద్య

పేజీలు : 48

వెల: ₹ 60

స్థాపత్యవిద్య

పేజీలు : 96

వెల -₹150/-



గణపతి రూపమంజరి

పేజీలు - 72,

వెల : ₹75/-



కాశ్యపశిల్ప ప్రతిష్ఠావిధి

పేజీలు : 128

వెల : ₹150

For Copies: +91 9491411090
kvs.brahmacharya@gmail.com

In Public domain. Digitization Muthulakshmi Research Academy

కాశ్యపశాంతి మంజరి

పేజీలు : 128

వెల : ₹150/-

షోడశగణపతి

పూజావిధానం

పేజీలు: 112

వెల: ₹ 150

బాలప్రభ

పేజీలు - 60,

వెల : ₹100/-

యజ్ఞాయుధములు

పేజీలు 152

వెల ₹200/-

రూపకార

పేజీలు 128

వెల ₹150/-

యజ్ఞం 1874

పేజీలు 128

వెల ₹100/-



యాగశాల

పేజీలు 128

వెల ₹150/-

ఆలయవేదం

పేజీలు 152

వెల ₹200/-



శ్రీశైలీయం

పేజీలు 184

వెల ₹150

శివధర్మశాస్త్రం

పేజీలు 408

వెల ₹400

సుబ్రహ్మణ్య

రూపమంజరి

పేజీలు 176

వెల ₹160

కుంభాభిషేకం

పేజీలు -48

వెల ₹75

For Copies: +91 9491411090

kvs.brahmacharya@gmail.com

In Public domain. Digitization Muthulakshmi Research Academy



In Public domain. Digitization Muthulakshmi Research Academy

కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య

- విజయవాడలో సంప్రదాయ వైదిక శిల్పాచార్య కుటుంబంలో బ్రహ్మశ్రీ కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ, వెంకటనరసమ్మ దంపతులకు జన్మించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీవేంకటేశ్వర వేదవిజ్ఞానపీఠం, ధర్మగిరిలో 8 సంవత్సరాల పాటు శైవాగమం అధ్యయనం చేశారు. శ్రీవేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం నుండి ఆగమశాస్త్రంలో ఆచార్య (ఎం.ఏ) పట్టా అందుకున్నారు.

- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవదాయ ధర్మదాయశాఖలో శిల్పశాస్త్ర అనువాదపథకంలో పండితులుగా చేరిన వీరు దేవాలయ నిర్మాణానికి సంబంధించిన కాశ్యపశిల్పశాస్త్రం (మొదటి భాగం) గ్రంథాన్ని అనువదించారు.

- కర్ణాటక శిల్పకళా అకాడెమి వారి 'కర్ణాటక సంప్రదాయ శిల్పగురుకుల కేంద్ర'లో బి.ఎఫ్.ఏ.ఎమ్.ఎఫ్.ఏ కోర్సుల సిలబస్ కమిటీ, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా, ఆగమశాస్త్ర పండితుడిగా, విషయనిపుణుడిగా ఉద్యోగించారు.

- సంస్కృత, ఆంధ్ర, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో పాండిత్యం గల వీరు పలు సెమినార్లలో పాల్గొని ఆగమ, శిల్పసంబంధమైన పరిశోధన పత్రాలు సమర్పించారు.

- శిల్పకళాభారతి, కందుకూరి యామబ్రహ్మయాచార్య శిల్పవ్మాయపీఠం ద్వారా వాస్తు- శిల్పశాస్త్రగ్రంథాల్ని శివాగమజ్ఞానవాహిని సంస్థ ద్వారా ఆగమశాస్త్ర గ్రంథాల్ని వెలువరిస్తున్నారు..

- పలువురు పీఠాధిపతులు.. మంత్రులు.. ప్రముఖుల ప్రశంసలు.. ఆగమవిద్వాన్.. శాస్త్రప్రవీణవంటి బిరుదులతో సన్మానాలు అందుకున్నారు. పలు పత్రికలలో ఆధ్యాత్మిక కాలమిస్టుగా సుమారు రెండువందలకు పైగా వ్యాసాలు రచించారు.

- శ్రీశైలదేవస్థానం వారి శ్రీశైలప్రభ ఆధ్యాత్మిక మాసపత్రికలో సహాయసంపాదకుడిగా ఉద్యోగించి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ ధర్మదాయశాఖ వారి ఆరాధన మాసపత్రికకు ఉపసంపాదకులుగా ఉన్నారు.



చరవాణి:
9491411090

మెయిల్:
kvs.brahmacharya@gmail.com

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిల్పకళాభారతి వ్యవస్థాపకులు

కందుకూరి వేంకట గోవిందేశ్వర శర్మ

In Public domain. Digitization Muthulakshmi Research Academy

శిల్పదీపిక

సంప్రదాయ
శిల్పశాస్త్రాధ్యయనానికి
తొలి కృతి

మైసూరు మహారాజగురు

శివయోగి శిల్పసిద్ధాంతి

శ్రీశ్రీశ్రీ సిద్ధలింగస్వాములవారు శైవబ్రహ్మర్షి శిల్పగురుకులం నెలకొల్పి వందలాది సంప్రదాయ శిల్పులను తయారు చేశారు. అక్కడ చదువుకునే విద్యార్థుల కోసం వారు శిల్పవిద్యారహస్యోపనిషత్తు, శిల్పసారం, శిల్పాదర్శ మొదలైన గ్రంథాలు వెలువరించారు. ఆ శిల్పాదర్శ గ్రంథమే 'శిల్పదీపిక' పేరుతో తెలుగులో అనువాదమైన ఈ పుస్తకం.

ఇందులో శిల్పశాస్త్ర అధ్యయనం చేసే విద్యార్థులకు ఉపయుక్తమైన అనేకమైన అంశాలున్నాయి. ముఖ్యంగా ఆచార్యవరణం, ఆచార్య, స్థపతి,వర్ధకి, తక్షక,సూత్రగ్రాహి మొదలైనవారి లక్షణం, మానసాధనం, భూపరీక్ష, ఆయదిలక్షణం, దిక్పరిచ్ఛేదజ్ఞానం, గృహారంభ ముహూర్తనిర్ణయం, దేవాలయ స్థాననియమాలు, రాజధాని శాలాస్థాన నిర్ణయం మొదలైన అనేక విషయాలు ఉన్నాయి.

సంస్కృతమూలం కన్నడానువాదంతో ఉన్న పుస్తకాన్ని శిల్పకళాభారతి వ్యవస్థాపకులు ఆచార్యవిశ్వకర్మ కందుకూరి వేంకట గోవిందేశ్వరశర్మ సంపాదించగా తెలుగుపాఠకుల కోసం కందుకూరి వేంకట సత్యబ్రహ్మాచార్య అనువదించారు.



శిల్పశాస్త్రంపై అభిరుచి ఉన్నవారు తప్పనిసరిగా ఈ పుస్తకం చదవాలి.